జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 100 | హైదరాబాద్, జనవరి 28 గురువారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## మద్దతు ధరతో ...

# కూరగాయలు కొనేందుకు ప్రభుత్వం సిద్ధం



సిద్దిపేట,జనవరి 27, ప్రజాపాలన : అవసరమైతే రైతుల వద్ద నుంచి ప్రభుత్వమే మద్దతు ధరతో కూరగాయలు కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని సీఎం కేసీఆర్ ప్రకటించారు. జిల్లాలోని ములుగు మండలంలో గల వంటిమామిడి మార్కెట్ యార్డ్ ను బుధవారం కేసీఆర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కెట్ కు ఆలుగడ్డలు తీసుకువచ్చిన నెంటూర్ గ్రామానికి చెందిన కిచ్చుగారి స్వామి, బంగ్లా వెంకటాపుర్ చెందిన రైతులతో సీఎం మాట్లాడారు. ఆలుగడ్డలు ఎంత ధరకు అమ్ముడుబోతున్నాయో, వాటికి ఎంత పెట్టుబడి పెట్టారు, గిట్టుబాటు ధర ఎంత వస్తుందో వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ రైతుల వద్ద నుంచి కేవలం నాలుగు శాతం మాత్రమే కమీషన్ తీసుకోవాలని కమీషన్ ఏజెంట్లకు సీఎం సూచించారు. ఎవరూ కూడా రైతులను ఇబ్బంది పెట్టకూడదని పేర్కొన్నారు. మార్కెట్ కు అనుబంధంగా కూరగాయల నిల్వ కోసం 50 ఎకరాల భూమిలో కోల్డ్ స్టోరేజ్ మిగతా 3లో..



# మాక్ అసెంబ్లీ పై సమీక్షా సమావేశం

### మెజారిటీ ప్రజలు ఈ దేశాన్ని పాలించడమే ప్రజాస్వామ్య స్ఫూర్తి బహుజనుల అంతిమ లక్ష్యం రాజ్యాధికారమే :గూడూరి సీతామహాలక్ష్మీ

విజయవాడ (ప్రజాపాలన): బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా అంబేద్కర్ రాజనీతి మూమెంట్, పూలే, అంబేద్కర్ రాజ్యాధికార సమితి, మాస్టర్ కీ స్నేహ సంస్థలు సంయుక్తంగా రూపొందించిన మాక్ అసెంబ్లీని విజయవంతం చేసిన బహుజనులందరికీ గూడూరి సీతామహాలక్ష్మీ ధన్యవాదాలు తెలిపారు. మాక్ అసెంబ్లీ పై సమీక్షా సమావేశం జరిపిన తదనంతరం పత్రికా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుండి 400 కు పైగా బహుజన నాయకులు ఈ మాక్ అసెంబ్లీలో ఎం ఎల్ ఏ లుగా,ఎం ఎల్ సీలుగా అనేక బహుజన కులాల నుండి నాయకులు పాల్గొనడం జరిగింది అన్నారు.మాక్ అసెంబ్లీలో బీసీ కులానికి చెందిన తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం ఆనందదాయకం అన్నారు. మిగతా 3లో..

# ఎర్రకోట ఘటనలపై కేంద్రం సీరియస్



ఢిల్లీ,జనవరి 27, ప్రజాపాలన : దేశరాజధానిలో జరిగిన విధ్వంస ఘటనలపై కేంద్రం సీరియస్ అయ్యింది. ఈ ఘటనలను కేంద్ర హోంశాఖ బుధవారం రివ్యూ చేసింది. ఎర్రకోటపై ఇతర జెండాలు ఎగురవేసిన ఘటనపై హోంశాఖ దృష్టి పెట్టింది. జెండాలు ఎగురవేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హోంశాఖ ఆదేశించింది. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దోషులను గుర్తించాలని పోలీస్‌శాఖకు కేంద్రం సూచించింది. ఐబీ చీఫ్‌తో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భేటీ అయ్యారు. ఇప్పటికే 35 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిన పోలీసులు, 200 మంది నిందితులను గుర్తించారు. ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ కేసు విచారణ చేపట్టింది. ఇదిలా ఉంటే, ఫిబ్రవరి 1న రైతు సంఘాలు పార్లమెంట్ ర్యాలీ తలపెట్టాయి. అయితే, నిన్నటి ఢిల్లీ ఘటన కారణంగా రైతులు పునరాలోచనలో పడ్డారు. పార్లమెంట్ ర్యాలీని వాయిదా వేసుకునే ఆలోచనలో ఉన్నారు. ఎర్రకోటను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ పటేల్ సందర్శించారు. రెడ్‌ఫోర్ట్‌లో ధ్వంసమైన భాగాలను ప్రహ్లాద్ పటేల్ పరిశీలించారు. కోటపై జెండాలు పాతే క్రమంలో .. రెడ్‌ఫోర్ట్‌లో కొన్ని చోట్ల గోడలు ధ్వంసమైనట్టు గుర్తించారు.

## ప్రాజెక్టులు, హైవే ప్రాజెక్టుల పై సీఎస్ తో ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్




ఢిల్లీ, జనవరి 27, ప్రజాపాలన :ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ప్రగతి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, వివిధ రైల్వే ప్రాజెక్టులు , హైవే ప్రాజెక్టులు, పారిశ్రామిక కారిడార్ల తో పాటు ప్రధాన మంత్రి భారతీయ జనౌషధి పరియోజనలో సాధించిన పురోగతిని సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ హెచ్-161 లోని సంగారెడ్డి అకోలా %నాందేడ్ సెక్షన్ లో నాలుగు లేనింగ్ విషయంలో మిగతా 3లో..

# రైతు సంఘాల్లో చీలిక.. వైదొలగిన రెండు సంఘాలు





న్యూఢిల్లీ,జనవరి 27, ప్రజాపాలన : వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ మంగళవారం రిపబ్లిక్ డే రోజు మంగళవారం నిర్వహించిన ట్రాక్టర్ పరేడ్ సందర్భంగా చెలరేగిన హింస నేపథ్యంలో రైతు సంఘాల మధ్య చీలిక వచ్చింది. రాష్ట్రీయ కిసాన్ మజ్దూర్ సంఘటన్, భారతీయ కిసాన్ యూనియన్ (బీకేయూ) ఆందోళన నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించాయి. మంగళవారం చోటు చేసుకున్న హింసను రెండు సంఘాలు ఖండించాయి. ఈ పద్ధతిలో నిరసనను కొనసాగించలేమని సంఘాల నేతలు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ కిసాన్ మజ్దూర్ సంఘటన్ నాయకుడు ఘామిపూర్ సరిహద్దులో వీఎం సింగ్ మాట్లాడుతూ తమ యూనియన్ రైతుల నిరసన నుంచి తక్షణమే ఉపసంహరించుకుంటుందని, నిరసన జరిగిన పద్ధతి ఆమోదయోగ్యం కాదన్నారు. 'మేం మా ఆందోళనను నిలిపివేస్తున్నామని, కానీ రైతుల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుందని' పేర్కొన్నారు.రిపబ్లిక్ డే సందర్భంగా రైతులు నిర్వహించిన ట్రాక్టర్ పరేడ్ సందర్భంగా చోటు చేసుకున్న హింసతో తనకు, తన సంస్థకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. భారతీయ కిసాన్ యూనియన్ నాయకుడు రాకేశ్ తియాక్‌తో కలిసి ఆందోళన చేయలేదని తెలిపారు. రిపబ్లిక్ డేను అగౌరవపరచడం తమ ఉద్దేశం కాదన్నారు. ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న వారి ఉద్దేశం వేరుగా ఉందని ఆరోపించారు. ఇదిలా ఉండగా.. తాము సైతం నిరసన నుంచి వైదొలగుతున్నామని భారతీయ కిసాన్ యూనియన్ (భాను) అధ్యక్షుడు ఠాకూర్ భాను ప్రతాప్ సింగ్ అన్నారు. 'ఢిల్లీలో జరిగిన హింసను చూసి బాధపడుతున్నానని, మా 58 రోజుల నిరసనను ముగించాను' అన్నారు. మంగళవారం జరిగిన నిరసన సందర్భంగా సుమారు 300 మంది పోలీసులు గాయపడగా.. ఓ నిరసనకారుడు మృతి చెందగా.. గాయపడ్డ వారి సంఖ్య తెలియలేదు. హింసకు సంబంధించిన కేసులు 200 మందిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివిధ పోలీస్‌స్టేషన్లలో 20కిపైగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.




# జైలు నుంచి శశికళ విడుదల

చెన్నై,జనవరి 27, ప్రజాపాలన : అన్నాడీఎంకే బహిష్కృత నేత శశికళ జైలు నుంచి విడుదల అయ్యారు. అవినీతి కేసులో శశికళ నాలుగేళ్ల జైలు శిక్ష అనుభవించింది. ఈ శిక్ష నేటితో పూర్తి అయింది. అయితే కొద్దిరోజుల క్రితం.. కరోనా బారినపడ్డ శశికళ బెంగళూరు విక్టోరియా ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. జనవరి 20వ తేదీ నుంచి ఆమె కరోనా చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఆమె విడుదలకు సంబంధించిన ప్రక్రియను పరప్పన అగ్రహార జైలు అధికారులు ఆస్పత్రిలోనే పూర్తి చేశారు. ఇప్పటికే శశికళ జైలు నుంచి విడుదలయ్యేందుకు ఆమె రూ.10కోట్ల జరిమానా చెల్లించారు. 2017 ఫిబ్రవరిలో అక్రమాస్తుల కేసులో శశికళను అరెస్టు చేశారు.జయలలిత చనిపోయిన సమయంలో శశికళ అన్నాడీఎంకే పార్టీ పగ్గాలు చేపట్టి సీఎం కావాలని ప్రయత్నాలు చేశారు. కానీ అక్రమాస్తుల కేసుల్లో దోషిగా తేలడంతో ఆమె జైలుకు వెళ్లారు. తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. మిగతా 3లో..

# పీఆర్సీ నివేదిక ఉద్యోగుల్ని అవమానించడమే:రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,జనవరి 27, ప్రజాపాలన : పీఆర్సీ రిపోర్ట్‌ను కాంగ్రెస్ ఎంపీ రేవంత్‌రెడ్డి ఆక్షేపించారు. 'ఉద్యోగులు పెట్టుకున్న ఆశల మీద పీఆర్సీ రిపోర్ట్ నీళ్లు చెల్లింది. 7.5 శాతం ఫిట్‌మెంట్ ప్రతిపాదించడం దిగ్భ్రాంతి కలిగించింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత మొదటి పీఆర్సీ ఇంత ఘోరంగా ఉంటుందని ఊహించలేదు. ఇది ఉద్యోగులను అవమానించడమే. నివేదిక రూపకల్పన మీద అనుమానం కలుగుతోంది. పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకుని 43 శాతం తగ్గకుండా పీఆర్సీ ఇవ్వాలి' అని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.



## మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# రిలయన్స్ వ్యాపారాలను బహిష్కరిస్తాం




## టీవీలు ఉన్నన్ని రోజులు కేబుల్ ఆపరేటర్లు ఉంటారు
### రాష్ట్ర ఎమ్ఎస్ ఓ సంఘం అధ్యక్షుడు సుభాష్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 27 ( ప్రజాపాలన ) : కేబుల్ ఆపరేటర్లను బెదిరించడం సబబు కాదని ఎంఎస్ఓల రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్ రెడ్డి హితవు పలికారు. బుధవారం జిల్లా కేంద్రంలోని క్లబ్ లో ఏర్పాటు చేసిన ఎంఎస్ఓ, ఎల్ సిఓ జేఏసిల ఆధ్వర్యంలో కేబుల్ ఆపరేటర్ల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జియో అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేస్తామని హెచ్చరించారు. కంపెనీలు పరిశ్రమలు జియో వారికే కాదు మాకు కూడా ఉన్నాయని అన్నారు. టీవీలు ఉన్నన్ని రోజులు కేబుల్ ఆపరేటర్లు ఉంటారని గుర్తు చేశారు. చట్టప్రకారం కేబుల్ ఆపరేటర్ పై జరిగే దాడులను ఎదుర్కొంటామని సూచించారు. ప్రస్తుతం ఉన్న కేబుల్ ఆపరేటర్ల వ్యాపారాన్ని జియో అక్రమ పద్ధతులలో ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రిలయెన్స్ వ్యాపారాలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. కేబుల్ ఆపరేటర్లపై జియో కార్పోరేట్ కంపెనీ ఆగడాలను ఆపాలని హెచ్చరించారు.

ఇటీవలి కాలంలో ఎంఎస్ఓలుగా చెప్పుకుంటున్న కార్పోరేట్ కంపెనీలు బెదిరిస్తున్నారని చెప్పారు. ఎంతోకాలంగా కేబుల్ ఆపరేటర్లు ఉన్న ప్రాంతాలలో ఉచితంగా జియో సెట్ టాప్ బాక్సులు ఇస్తామని ప్రచారం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొంత మంది అసాంఘిక శక్తులను డిస్ట్రిబ్యూటర్లుగా నియమించి బెదిరింపులకు పాల్పడుతున్నాయని వివరించారు. 1990 నుంచి సేవలు అందిస్తున్న స్థానిక కేబుల్ ఆపరేటర్ల నుంచి వాళ్ళ కస్టమర్లను తీసుకుంటామని బెదిరింపులకు పాల్పడడం విచారం వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో ఇలాంటి డమ్మీ ఆపరేటర్ల లాంటి సమస్యల కారణంగా కేబుల్ ఆపరేటర్లు నెలవారీ చందామొత్తాలను పెంచుకోలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలవారీ చందా పెంచాలంటే డిటిహెచ్ కి మారటమో డిస్ కనెక్ట్ చేస్తామనో కస్టమర్లు అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆపరేటర్ల ఉనికికే ప్రమాదం ఏర్పడిందని అన్నారు.ఒక్కో ఆపరేటర్ సగటున 6 నుంచి 10 మందికి ఉపాధి కల్పిస్తున్న విషయం విదితమేనని గుర్తు చేశారు. తెలంగాణలో దాదాపు 8000 మంది లోకల్ కేబుల్ ఆపరేటర్లు ఉన్నారు. మీరు ఈ వ్యాపారంలోకి వచ్చినప్పుడు కేబుల్ ఆపరేటర్లను కూడా కేబుల్ వ్యాపారంలో భాగస్వాములను చేసుకుంటామని వాగ్దానం చేశారు. కానీ అందుకు భిన్నంగా మీరు మీ ఫైబర్ నెట్ వర్క్ ద్వారా హోత్ వే ద్వారా వ్యాపారం చేయటం వలన మా ఆపరేటర్లు దెబ్బతింటున్నాయని వివరించారు.అందువలన మా కేబుల్ ఆపరేటర్ల వ్యాపార పరిధిలోకి మీ అక్రమ చొరబాటు మీద వెంటనే మీ వైఖరి స్పష్టం చేయాలని కోరుతున్నాము. అది ఇద్దరికీ శ్రేయస్కరమని హితవు పలికారు. అలా జరగని పక్షంలో మా ఐదు లక్షల కేబుల్ ఆపరేటర్ల కుటుంబాలు రిలయెన్స్ ఉత్పత్తులనూ బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జితేందర్ రెడ్డి కిషోర్, నాగేందర్, రాజ శేఖర్ శెట్ కర్, వెంకట్,రవి ,సాగర్, కృష్ణ, సురేష్, ఉపేందర్, కోటేశ్వర రావు,సాయిబాబా, విద్యాసాగర్,గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



## సారంగాపూర్ మండలంలో గణతంత్ర వేడుకలు

సారంగాపూర్, జనవరి 26 (ప్రజాపాలన): సారంగాపూర్ మండల కేంద్రంలోని 72వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దార్ ఎంపీడీఓ పోలీసు స్టేషన్ వ్యవసాయ సహకార సంఘం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల విద్యాధికారి కార్యాలయలలో జాతీయ జెండాలను ఎగరేసి వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోలా జమునశ్రీనివాస్ జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి తహసీల్దార్ తిరుమల్ ఎంపీడీవో పుల్లయ్య ఎస్ఐ కిరణ కుమార్ వైద్యాధికారి మైత్రిరాని విద్యాధికారి భిమయ్య ప్యాక్స్ చైర్మన్ ఏలేటి నరసింహ రెడ్డి మండల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను కలిసిన తెలంగాణ జెడ్.పి.టి.సి ల సంఘం ఉపాధ్యక్షురాలు బి.సుధారాణి



వెల్గటూర్, జనవరి 27 (ప్రజాపాలన). : వెల్గటూర్ జెడ్ పి టి సి బి సుధారాణి ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్ర జెడ్.పి.టి.సిల సంఘ ఎన్నికలలో ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక కాగా తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి ఆశీర్వచనం తీసుకున్నారు. తె.రా.స రాష్ట్ర నాయకులు మాజీ ఎం.పీ.పీ పొనుగోటి శ్రీనివాసరావు, డాక్టర్ బి. రామస్వామి మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సుధారాణికి మంత్రి ఈశ్వర్ శుభాకాంక్షలు తెలిపారు. వెల్గటూర్ అభివృద్ధితోపాటు రాష్ట్రంలోని జడ్.పి.టి.సి లకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ కు సుధారాణి రామస్వామి కృతజ్ఞతలు తెలియజేశారు.

## డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం-కలెక్టర్ జి.రవి



జగిత్యాల, జనవరి 27 (ప్రజాపాలన): జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ జి.రవి డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు నిర్వహించారు. ఈ సమావేశంలో జిఎం ఇండస్ట్రియల్ ఉపేందర్, పిడి డిఆర్డిఏ, లక్ష్మీనారాయణ ఎం వి ఐ వంశీధర్, ఎల్ డి యం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సిఎంఆర్ఎఫ్ కొండంత అండ
### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 27 ( ప్రజాపాలన ) : దీర్ఘకాల రోగాలతో బాధపడుతున్న వారికి సిఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దీర్ఘకాల జబ్బులకు మంచి వైద్య చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని హితవు పలికారు. పలువురు లబ్ధిదారులకు 3,04,000 రూపాయల చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మల్లేశం, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, రైతు బంధు అధ్యక్షులు ఖాజా పాషా, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, మర్పల్లి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ అశోక్ (పట్లూరు), ఎంపిటిసి సంగీత వసంత్, సర్పంచ్ జైపాల్ రెడ్డి, మల్లేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని రెవెన్యూ అధికారుల పై చర్యలు తీసుకోవాలి
### బెల్లంపల్లి నేషలలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మద్దెల శ్రీనివాస్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి/ బెల్లం పెల్లి, జనవరి25, ప్రజాపాలన :బెల్లంపల్లిలో తహసీల్దార్ కార్యక్రమంలో అధికారులు సమయ పాలన పాటిచకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని బెల్లంపల్లి నేషలలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మద్దెల శ్రీనివాస్ అన్నారు.మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. కార్యాలయంలో అవసరం ఉన్న పేద ప్రజలు గంటల తరబడి వేచిఉండలసి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. వేల వేల జీతాలు తీసుకుంటున్న ఉద్యోగాలు ప్రజల కు అందుబాటులో ఉండలసిన అధికారులు అధికార పార్టీ లీడర్లకు మాత్రమే స్పందిస్తున్నారని ఆరోపించారు.ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం తప్పనిసరి కుల ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్ అవసరం ఉంటుంది ని , కొందరు రోజుల వారిగా తిరిగీ అలసిపోయిన కార్పొరేషన్ ఋణాల కోసం దరఖాస్తు విరమిచుకోవడం జరుగుతుందని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి రెవెన్యూ అధికారులు సమయ పాలన పాటిచే విదంగా చూడాలని , పేద ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నేషలలిస్ట్ కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి నాయకులు,యూత్ నాయకులు పవన్ గాలి పెల్ రాకేష్, శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఏ ఎన్ యం కోమల కు సన్మానం
### టి.పి.పి.డబ్ల్యు.యస్ జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు దురిశెట్టి శ్రీనివాస్



మల్లాపూర్, జనవరి27 ( ప్రజాపాలన ) :72 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని జగిత్యాల ఖిల్లాలో జిల్లా కలెక్టర్ గుగులోతు రవి చేతుల మీదుగా ఉత్తమ ఏ ఎన్ యం గా మల్లాపూర్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏ ఎన్ యం గా పనిచేస్తున్న మిడిదొడ్డి కోమల ఆవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం వెంపెల్లి గ్రామంలో కోమల నివాసంలో తెలంగాణ ప్రొఫెషనల్ ఫోటో గ్రాఫర్ ల వెల్ఫేర్ సొసైటీ జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు దురిశెట్టి శ్రీనివాస్ కోమలను శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించి అభినందించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ 2009 సంవత్సరంలో మల్లాపూర్ మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరి చరుకు గా పనిచేస్తూ సంబంధిత అధికారులకు సిబ్బందికి అందుబాటులో ఉంటూ మన్ననలు పొందుతూ అలాగే కరోనా వ్యాధి విజృంభిస్తున్న సమయంలో తను ఆసుపత్రికి వచ్చే రోగులకు చేసిన సేవలకు గాను కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకోవడం సంతోష దాయకమని శ్రీనివాస్ అన్నారు. ఇట్టి కార్యక్రమములో గ్రామ సర్పంచ్ బిట్ల సరోజన నరేష్, ఉపసర్పంచ్ వెల్మాల రాజ నరసయ్య, యంపీ టి సీ గుగ్లావత్ భూమి రాజేందర్, మల్లేష్, వట్టిమల్ల వెంకట స్వామి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీ.ఎం.కే.సీ.ఆర్, కొప్పుల ఈశ్వర్ చిత్రపటానికి పాలాభిషేకం



వెల్గటూర్, జనవరి 27 (ప్రజాపాలన) బీఅగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేసినందుకు కృతజ్ఞతగా అగ్రవర్ణాల నాయకులు బుధవారం రోజు వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం కేసీఆర్ కు కొప్పుల ఈశ్వర్ కు వెల్గటూర్ అగ్రవర్ణాల నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం పూలమాలవేసి.తెలంగాణ రాష్ట్రంలో పది శాతం రిజర్వేషన్లు అమలు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు, సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ కొప్పుల ఈశ్వర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ కూనమల్ల లక్ష్మీ లింగయ్య,జడ్పీటీసీ సుధారాణి రామస్వామి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఏలేటి కృష్ణ రెడ్డి గారు ఎండపల్లి పిఎసిఎస్ చైర్మన్ గూడ రామ్ రెడ్డి, ఎండపల్లి సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి, వెల్గటూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేగొండ రామన్న, రేణిగుంట ప్రసాద్, టి.ఆర్.ఎస్ నాయకులు ముస్కు దేవేందర్ రెడ్డి, గాగి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మారం జగన్ మోహన్ రెడ్డి, వన్నెల అంజనా రెడ్డి, కనపర్తి సుధాకర్ రావు, తె.రా.స వెల్గటూర్ మండల శాఖ అధ్యక్షులు చల్లూరి రామచంద్ర గౌడ్ కోటిలింగాల దేవస్థానం చైర్మన్ పదిరె నారాయణరావు, పెద్ది శ్రీనివాస్, గుంత శ్రీనివాస్, సంతోష్, జూపాక కుమార్ పాల్గొన్నారు

## డిప్యూటీ తాసిల్దార్ అబూబకర్ కు నాయకుల, అధికారుల అభినందనలు



వెల్గటూర్, జనవరి 27 ( ప్రజాపాలన). వెల్గటూర్ మండల డిప్యూటీ తహసీల్దార్ అబు బాకర్ జగిత్యాల్ కేంద్రములో మంగళ వారం డెబ్బై రెండవ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎం.పి.పి కునమల్ల లక్ష్మీ లింగయ్య, జెడ్.పి.టి.సి బి. సుధారాణి రామస్వామి, వైస్ ఎం.పీ.పీ ముస్కు కవిత దేవేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎం.డి రియాజ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఎలెటి కృష్ణారెడ్డి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముల్కల్ల గంగారం, తె.రా.స అధ్యక్ష కార్యదర్శులు చల్లూరి రామచంద్ర గౌడ్, సింహాచలం జగన్, తె.రా.స ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల సురేష్, ఈ అవార్డు తీసుకున్నందుకు తహసీల్దార్ ఎం. రాజేందర్, మండల అభివృద్ధి అధికారి సంజీవరావు, మండల విద్యాధికారి బత్తుల భూమయ్య, ఏ.పీ.ఎం చంద్రకళ, రక్షక భట అధికారి ప్రేమ్ కుమార్, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రమేష్, డాక్టర్ కిరణ్ కుమార్, కోటిలింగాల దేవస్థానం చైర్మన్ పదిరె నారాయణరావు, సహకార సంఘం అధ్యక్షులు గూడ రామ్ రెడ్డి, గోలి రత్నాకర్, సర్పంచులు అనుమల తిరుపతి, మారం జలంధర్ రెడ్డి, పొన్నం స్వరూప తిరుపతి గౌడ్, గాగిరెడ్డి లింగమ్మ రాజేశ్వర్ రెడ్డి, గెల్లు శేఖర్, కొప్పుల విద్యాసాగర్, బోడకుంటి రవి, ఎం.పీ.టీ.సీ సభ్యులు, బి.జె.పి మండల శాఖ అధ్యక్షులు తంగళ్ళపల్లి చక్రపాణి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## బీరుపూర్ మండలంలో 72 గణతంత్ర వేడుకలు



బీరుపూర్, జనవరి 26 (ప్రజాపాలన): బీరుపూర్ మండల కేంద్రంలోని 72వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దార్ ఎంపీడీఓ పోలీసు స్టేషన్ వ్యవసాయ సహకార సంఘం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల విద్యాధికారి కార్యాలయలలో జాతీయ జెండాలను ఎగరేసి వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ జడ్పీటీసీ పాత పద్మరమేష్ వైస్ ఎంపీపీ బలుమురి లక్ష్మణ్ రావు తహసీల్దార్ నాగార్జున ఎంపీడీవో మల్లారెడ్డి ఎస్ఐ మనోహర్ రావు విద్యాధికారి భిమయ్య ప్యాక్స్ చైర్మన్ ముప్పాల రాంచందర్ రావు మండల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## బంట్వారం గ్రామాభివృద్ధికి సహకరిస్తా
### ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 27 ( ప్రజాపాలన ) : బంట్వారం గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం అందజేస్తానని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హామీ ఇచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బంట్వారం మండలానికి చెందిన బంట్వారం గ్రామ ప్రజలు కె. వెంకటేశం, రాజు, శివ కుమార్, సుశీల(మాజీ వార్డ్ మెంబర్), సావిత్రి, సునీత, రత్నయ్య, దేవయ్యలతో పాటు మరో 50 మంది ఇతర పార్టీ నాయకులకు ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే టిఆర్ఎస్ పార్టీలోకి వలసలు ప్రారంభమయ్యాయని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అకర్షితులై తెరాస పార్టీలో చేరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మల్లేశం, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, రైతు బంధు అధ్యక్షులు ఖాజా పాషా, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఎవరో ఒకరు మెట్టు దిగితే మంచిది

న్యూఢిల్లీ, జనవరి 27 (ప్రజాపాలన) : మూడు నూతన సాగు చట్టాలకు వ్యతిరేకంగా కర్షకులు చేస్తున్న ధర్నా నెలన్నర రోజులైనా ఒక కొలిక్కి రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. పంజాబ్, హర్యానా తదితర రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలివస్తున్న రైతులు దేశ రాజధాని దిల్లీ సరిహద్దుల్లో ఎండ, వానా, చలిని లెక్కచేయకుండా ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్నారు. చట్టలాను రద్దు చేసేవరకు, కనీస మద్దతు ధరకు లిఖిత పూర్వకమైన హామీ ఇచ్చేవరకు తమ ఆందోళనను విరమించేది లేదని రైతు నేతలు తేల్చి చెబుతున్నారు. ఈ రెండు డిమాండ్ల విషయంలో ఎలాంటి రాజీలేదని స్పష్టం చేస్తున్నారు. ఇప్పటివరకు 11 సార్లు జరిగిన చర్చలు విఫలమయ్యాయి. మళ్లీ చర్చలు జరపాలని, సుప్రీం కోర్టు ప్రమేయం లేకుండా సమస్యను పరిష్కరించుకోవాలని అటు ప్రభుత్వం ఇటు రైతులు అంగీకారానికి రావడం ఆశావాహ పరిణామం. జై జవాన్, జై కిసాన్ అని 60ల్లో నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి పిలుపునిచ్చారు. అన్నం పెట్టే అన్నదాత అంటే అందరికీ గౌరవమే. వారి సమస్యల పట్ల ప్రతి ఒక్కరికీ సానుభూతి ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం ఎంతోకొంత దిగిరావాలని అందరూ కోరుకుంటున్నారు. ఆఖరికి సర్వోన్నత న్యాయస్థానం సైతం సానుకూలంగా స్పందించింది. నలుగురు సభ్యులతో కమిటీని నియమించింది. వీరిలో ఒక సభ్యుడు భూపేందర్ సింగ్ మాన్ కమిటీ నుంచి తప్పుకున్నారు. అశోక్ గులాటీ, అనిల్ ఘన్వాత్, ప్రమోద్ కుమార్ జోషీ మిగిలిన సభ్యులు. రెండునెలల్లో సమస్య పరిష్కారానికి బాటలు వేయాలని ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బోబ్డే సారథ్యంలోని సుప్రీంకోర్టు దర్మాసనం ఆదేశించింది. అంతేకాక సాగు చట్టాలపై స్టే విధించింది. ఆందోళన చేస్తున్న రైతుల్లో ఎక్కువమంది పంజాబ్ కు చెందిన వారని, వారిలో సిక్కులే ఎక్కువ మందన్న వాదన వినపడతోంది. దీనిని కాదనడం కూడా కష్టమే. దేశంలోని ఇతర ప్రాంతాల రైతులు ఉద్యమం పట్ల పెద్దగా స్పందించడం లేదు. దక్షిణాదిని పక్కనపెడితే ఉత్తరాదికి చెందిన రాజస్థాన్, యూపీ, మధ్యప్రదేశ్, తదితర రాష్ట్రాల రైతులు ఉద్యమంలో పెద్దయెత్తున పాల్గొన్న దాఖలాలు లేవు. పంజాబ్, హర్యానాల్లో వరి, గోధుమ ఎక్కువగా పండిస్తారు. ప్రభుత్వం ప్రకటించిన 23 మద్దతు ధరల పంటల జాబితాలో ఈ రెండు పంటలున్నాయి. కనీస మద్దతు ధరకు హామీ లేకపోవడం వల్ల



వరి, గోధుమ రైతులు ఎక్కువగా నష్టపోతారు. పంజాబ్ లో చాలా మంది రైతులు సంపన్నులు. రాజకీయాలను ప్రభావితం చేసే శక్తి అక్కడి రైతులకు ఉంది. అకాలీదళ్ కు సంపన్న జాట్ సిక్కు రైతుల మద్దతు ఉంది. సాగు చట్టాలకు వ్యతిరేకంగా అకాలీదళ్ కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలగింది. భాజపాతో పొత్తునూ వదలుకుంది. కాంగ్రెస్ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ కూడా పరోక్షంగా రాజకీయ కారణాలతో ఉద్యమానికి మద్దతు పలుకుతున్నారు. అన్నింటికీ మించి విదేశాల్లో ఉన్న సిక్కులు అక్కడి ప్రభుత్వాల ద్వారా భారత్ పై ఒత్తిడి తెస్తున్నారు. కెనడా లో పెద్దసంఖ్యలో స్థిరపడిన సిక్కులు అక్కడి ప్రధాని జస్టిన్ ట్రూడో ద్వారా భారత్ పై ఒత్తిడి తెచ్చారు. ఆయన కూడా అనాలోచితంగా మాట్లాడారు. కెనడాలో లో 17 మంది సిక్కు ఎంపీలున్నారు. నలుగురు సిక్కు మంత్రులున్నారు. భారత్ లో కూడా ఇంతమంది సిక్కు ఎంపీలు, మంత్రులు లేరు. బ్రిటన్, ఆస్రేలియాల్లోని సిక్కులు కూడా అక్కడి రాయబార కార్యాలయాల ద్వారా ఒత్తిడి తెస్తున్నారు. రెండువైపులా కొంతమందికి ఉద్యమానికి ఖలిస్థాన్ రంగు పులుముతున్నారు. సుప్రీంకోర్టు నియమించిన కమిటీతో చర్చించబోమని కొంత మంది రైతునేతలు ప్రకటిస్తున్నారు. ఈ పరిణామాలు ఎంత మాత్రం వాంఛనీయం కావు. ఇవి సమస్యను పక్కదోవ పట్టిస్తాయి. యావత్ జాతి అన్నదాతలకు అండగా ఉంది. వారి సమస్యలు పరిష్కారం కావాలని మనసావాచా కర్మణా కోరుకుంటోంది. ఇది నిజం కావాలంటే ఇరుపక్షాలూ చెరో మెట్టుదిగాలి. ఢిల్లీలో జరిగిన సంఘటనలు దురదృష్టకరం. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రైతులు ఎర్రకోటపై జెండా ఎగురవేశారు. ఢిల్లీపై దండెత్తారు. ఒకరు మరణించారు. ప్రభుత్వ నిబంధనలను పక్కన పెట్టి, ఢిల్లీ నగరంలోకి చొచ్చుకురావడంతోనే ఈ పరిస్థితి ఏర్పడింది. అధికార పక్షం రైతు ఉద్యమంపై చేస్తున్న విమర్శలకు రైతులు ఈ ఘటనలతో తావిచ్చినట్లయింది. ఇప్పటికైనా సంయమనంతో వ్యవహరించి తమ డిమాండ్లను పరిష్కరించుకుంటేనే మంచిది.

# పవన్ కొందరివాడుగా మారిపోతారా!

ఏలూరు, జనవరి 27, (ప్రజాపాలన) : కళాకారులకు కులం ఉండదు అంటారు. వారి కళను అందరూ ఆదరించాలి. వెండి తెర వేలుపుల కులాలు ఏంటి అన్నవి ఈ మధ్యన ఎక్కువగా చర్చకు వస్తున్నాయి కానీ గతంలో అయితే ఎవరికీ అసలు తెలిసేది కాదు. ఎన్టీయార్ తెలుగుదేశం పార్టీ పెట్టి రాజకీయాల్లోకి వచ్చినా కూడా ఆయన కులం గురించి పెద్దగా జనాలకు తెలియదు. ఇక ఆయన్ని దైవాంశ సంభూతుడిగా జనం కొలిచి పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రిని చేశారు. ఆ తరువాత అంతటి సినీ గ్లామర్ తో పాటు గట్టి ఇమేజ్ ఉన్న చిరంజీవి పార్టీ పెడితే జనం పెద్దగా ఆసక్తి చూపించలేదు. దానికి కారణం ఆయన పార్టీకి కులపరమైన ప్రచారం ఎక్కువగా



తీసుకురావడమే. ఇక తాను అందరివాడిని అని 2014 ఎన్నికలకు ముందు జనసేన పార్టీని స్థాపించిన పవన్ కల్యాణ్ 2019 నాటికి మాత్రం చాలా రకాలుగా జనంలో నానారు. ఆయన చివరికి పోటీ చేసిన రెండు సీట్లూ కూడా కాపులు ప్రాబల్యం ఉన్నవి కావడంతో కోరి మరీ ఆ కులం రొచ్చులోకి దిగారా అన్న విమర్శలు అయితే వచ్చాయి. కానీ వ్రతమే చెడి ఫలితం మాత్రం తేడా కొట్టింది. ఇలా ప్రజారాజ్యం, జనసేనలకు రెండు చేదు అనుభవాలు కళ్ల ముందే అలా ఉన్నాయి. కానీ ఇపుడు మళ్లీ పవన్ కల్యాణ్ కోరి మరీ అదే తప్పు చేస్తున్నారా అన్న చర్చ అయితే సాగుతోంది. ఏ రాజకీయ నాయకుడు అయినా గెలవాలి అంటే అన్ని వర్గాల నుంచి ఆదరణ సంపాదించుకోవాలి. ఎన్టీయార్ కి చంద్రబాబుకు వెనక ఉన్న సామాజిక వర్గం ఓట్ల శాతం చాలా తక్కువ. అలాగే జగన్, వైఎస్సార్ లకూ సామాజిక వర్గం ఓట్లు తక్కువే. కానీ వీరంతా కులాల గోడలను చీల్చుకుని బయటకు వచ్చారు. తమ రాజకీయాల ద్వారా అందరివారు అని అనిపించుకున్నారు. పవన్ కల్యాణ్ జనసేన పేరిట పార్టీ పెట్టినపుడు మంచి సిద్ధాంతాలే వల్లించారు. అయితే ఆయన పొత్తుల ఎత్తుల వల్లనే అసలు ఫిలాసఫీ వెనక్కిపోతోంది అంటున్నారు. బీజేపీతో పొత్తు ద్వారా హిందూత్వ అజెండాను పవన్ భుజానికెత్తుకున్నారని విమర్శలు ఒకవైపు ఉంటూండగానే ఇపుడు బీజేపీ చేస్తున్న కుల రాజకీయం కూడా మిత్రుడిగా పవన్ కి చుట్టుకునేలా ఉందని అంటున్నారు. ఏపీ రాజకీయాలు చూసిన వారికి కుల ప్రభావం ఎంత ఉన్నా కూడా దాన్ని దాటి ఆలోచించేవారి వల్లనే ఘనమైన విజయాలు దక్కాయని చరిత్ర నిరూపించిన సత్యం. ఏపీలో మత రాజకీయాలకు అసలు తావు లేవు. అలాగే ఒక కులానికి చెందిన నాయకులకు గుత్త మొత్తంగా ఓట్లు వేసి గెలిపించిన చరిత్ర కూడా లేదు. బీజేపీ ఓ వైపు మతాన్ని దువ్వుతూన మరో వైపు కాపులకు గేలం వేస్తోంది. ఈ రెండు విభిన్న మార్గాల ద్వారా పయనం చేయడం ద్వారా బీజేపీ ఎంతవరకూ రాజకీయ లక్ష్యాన్ని చేరుతుందో తెలియదు కానీ పవన్ కళ్యాణ్ అందరి వాడు ఇమేజ్ ని మాత్రం ఈ పొత్తు తో డ్యామేజ్ చేస్తోంది అంటున్నారు. ఇప్పటికైనా పవన్ కల్యాణ్ బీజేపీ ఆడుతున్న ఈ సంకుచిత రాజకీయ క్రీడ నుంచి బయటకు వచ్చి అందరివాడుగా జనంలోకి వస్తేనే జనసేనకు మంచి భవిష్యత్తు ఉంటుందని అంటున్నారు. మరి పవన్ రాగలడా.

# తమిళనాట..ఉదయనిధి మాట

చెన్నై, జనవరి 27, (ప్రజాపాలన) : సాధారణంగా రాజకీయ పార్టీల అధినేతలు వారసులకు తాము ఉండగానే బాధ్యతలను కట్టబెట్టాలని చూస్తారు. కానీ తమిళనాడులో స్టాలిన్ విషయంలో అది జరగలేదు. కరుణానిధి నేతృత్వంలో అనేక సార్లు పార్టీ అధికారంలోకి వచ్చినా స్టాలిన్ మాత్రం ముఖ్యమంత్రి కాలేకపోయారు. కరుణానిధి చివర వరకూ ముఖ్యమంత్రి కుర్చీ మీద మమకారాన్ని వదులుకోలేకపోవడమే. కరుణానిధి జీవించి ఉండగా ఆయన కంటే స్టాలిన్ ను కలిసేందుకే ఎక్కవ మంది పోటీ పడేవారు. అప్పుడు స్టాలిన్ కు సన్నిహితంగా ఉన్నవారే నేడు పార్టీలో కీలకంగా మారారు. కరుణానిధి సయమంలో చక్రం తిప్పిన వారు ఇప్పుడు దాదాపు పక్కన ఉన్నారు. ఇప్పుడు స్టాలిన్ కు కూడా ఒక రకంగా ఇదే సమస్య ఎదురయింది. తన కుమారుడు ఉదయనిధి పెత్తనం పార్టీలో ఎక్కువవుతుంది. స్టాలిన్ ను కలిసే కంటే ఉదయనిధిని కలిస్తే పనిఅయి



పోతుందన్న భావన పార్టీలో వ్యక్తమవుతోంది. ఉదయనిధి సినీ హీరో కూడా కావడంతో ఆయన పార్టీకి ప్లస్ గానే చెప్పుకోవాలి. అందుకే ఉదయనిధిని స్టాలిన్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా చేశారు. అయితే ఎన్నికలు సమీపిస్తుండటంతో అనేక మంది నేతలు ఉదయనిధి దగ్గరకు క్యూ కడుతున్నారు. పార్టీలో సీనియర్లను పట్టించుకోకుండా ఉదయనిధి తనకు నమ్మకమైన వారిని చేరదీస్తున్నారు. వారికే టిక్కెట్లు అని చెబుతుండటంతో సీనియర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని స్టాలిన్ దృష్టికి తీసుకెళ్లేందుకు కొందరు సీనియర్ నేతలు ప్రయత్నించినట్లు తెలిసింది. కానీ ప్రశాంత్ కిషోర్ టీం సర్వే ఆధారంగానే టిక్కెట్ల కేటాయింపు ఉంటుందని స్టాలిన్ స్పష్టం చేసినట్లు సమాచారం. గతంలోనూ సీనియర్ నేతలకు, ఉదయనిధికి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయి. గతంలో జరిగిన నాంగునేరి, విక్రంవాడి ఉప ఎన్నికల్లో డీఎంకే ఓటమికి ఉదయనిధి కారణమని సీనియర్లు, సీనియర్లే కారణమని ఉదయనిధి పరస్పరం ఆరోపించుకున్న సంగతి తెలిసిందే. అప్పటి నుంచే ఉదయనిధి సీనియర్ నేతలంటేనే మండిపడుతున్నారు. ఎక్కువమందికి టిక్కెట్లు ఇప్పించుకుని తన టీం ఉండేలా చూసుకోవాలని ఉదయనిధి ప్రయత్నిస్తున్నారని డీఎంకేలో చర్చ జరుగుతుంది. ఉదయనిధికి చెక్ పెట్టాల్సింది స్టాలిన్ మాత్రవే కావడంతో ఆయనవైపే అందరూ చూస్తున్నారు.



## ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 27 ( ప్రజాపాలన ) : పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ అనంత హాస్పిటల్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహం అందించారు. వికారాబాద్ లోని కొత్త గడి జిల్లా పరిషత్ పాఠశాలలో గత సంవత్సరం పదవ తరగతిలో అత్యధిక గ్రేడ్ పాయింట్స్ సాధించిన విద్యార్థులకు అనంత్ రెడ్డి హాస్పిటల్ దివంగత మాజీ డైరెక్టర్ డాక్టర్ అనంత రెడ్డి స్మృత్యర్థం నగదు పారితోషికం అందజేశారు. 9.8 గ్రేడ్ పాయింట్లు సాధించిన ప్రవళికకు, ఎ.పూజలకు రూ.3500 ల చొప్పున, 9.7 గ్రేడ్ పాయింట్లు సాధించిన సి.స్వప్నకు రూ 3000ల చెక్కులను ఉపాధ్యాయుల సమక్షంలో అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రెడ్డి అనంత్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ గిరీషకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లికండ్ల నర్సిములు, అనంతయ్య, ఉమేష్, గోపాల్, రాజేందర్ ఎస్ఎంసి చైర్మన్ రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాక్ అసెంబ్లీ పై సమీక్షా సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

చట్ట సభలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఉండాలని పోరాడుతున్న తన తోటి బహుజన మహిళలందరూ మంత్రులుగా,ఎం ఎల్ ఏ లుగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషం గా ఉందన్నారు. దేశాన్ని పరిపాలించే సమర్థత,నైపుణ్యం అన్ని మన బహుజనులకు ఉన్నాయి అని తెలపడానికే ఈ మాక్ అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించడానికి ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఇంతకాలం మీరు ఇచ్చే వాళ్లుగా మేము(బహుజనులు) పుచ్చుకునే వాళ్లుగా ఉన్నామని మమ్మల్ని ఓటేసే యంత్రాలుగా మాత్రమే పరిగణించిన వాళ్లకు ఈ మాక్ అసెంబ్లీ కనువిప్పు కలిగించేదిగా ఉందన్నారు. ఇంత కాలం పాలించిన వారు 80 శాతం ఉన్న బహుజనుల సమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెందడం మూలంగానే పరిపాలన ఎలా చేయాలో ఆచరణాత్మకంగా చూపించడానికే మోడల్ అసెంబ్లీ ని రూపొంచామన్నారు.

రిజర్వేషన్ వల్ల మా ప్రతిభ తగలబడి పోతుంది అని గగ్గోలు పెడుతున్న ఈ అల్ప సంఖ్యాక వర్గాలకు తమ సమాధానం ఒక్కటే నని మాకు కావలసింది రిజర్వేషన్లు మాత్రమే కాదు చట్ట సభలన్నింట్లో ప్రాతినిధ్యం కావాలన్నదే తమ ధ్యేయం అన్నారు. జనాభా దామాషా ప్రకారము న్యాయం జరగాలంటే మొదట కులాల జననగణన జరగాలన్నారు. 40 లక్షల జనాభా ఉండి కూడాతమ ప్రాతినిధ్యం అసెంబ్లీలో కాలు పెట్టని కులాలు ఎన్నో ఉన్నాయన్నారు. మాక్ అసెంబ్లీ చెప్పదల్చుకున్నది ఇదే అన్నారు. అల్ప సంఖ్యాక వర్గాల ఆధిపత్యం లో తమ సమస్యలను వినిపించుకోలేని బహుజన కులాలకు గొంతుక గా ఈ మాక్ అసెంబ్లీ నిలిచిందన్నారు. మెజారిటీ ప్రజలు ఈ దేశాన్ని పాలించడమే ప్రజాస్వామ్య స్ఫూర్తి అన్నారు. బహుజనుల రాజ్యాధికారం తమ అంతిమ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాక్ అసెంబ్లీలో మంత్రులు గా పాల్గొన్న బహుజన మహిళా ప్రతినిధులు,బహుజన నాయకులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో నిర్వహించిన విధులకు గుర్తింపు

### పబ్లిసిటీ అసిస్టెంట్ కోట జ్ఞానేశ్వర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 27 ( ప్రజాపాలన ) : క్రమ శిక్షణతో సమయపాలన అనుసరిస్తూ విధులను చక్కగా నిర్వహించినందుకు అవార్డు వచ్చిందని పబ్లిసిటీ అసిస్టెంట్ కోట జ్ఞానేశ్వర్ తెలిపారు. బుధవారం ప్రజాపాలన జిల్లా ప్రతినిధితో మాట్లాడుతూ..విధులు నిర్వహించే సమయంలో ఏనాడు నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని వివరించారు. నా పై అధికారుల సూచనలను, సలహాలను, ఆదేశాలను తుచ తప్పకుండా పాటించడంతో నాకు ఈ గౌరవం దక్కిందని నేను భావిస్తున్నానని పేర్కొన్నారు. 1994లో రంగారెడ్డి జిల్లా డిపిఆర్ఓ లో నా మొదటి అపాయింట్ జరిగిందని చెప్పారు. 1998లో వికారాబాద్ డిపిఆర్ఒకు బదిలీపై వచ్చాను అన్నారు. 2005లో కమీషనర్ ఆఫీస్ ఐఎన్పిఆర్ లో విధులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వికారాబాద్ జిల్లా ఏర్పడిన అనంతరం 2016లో పబ్లిసిటీ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నప్పుడు నాకు అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. పై అధికారుల సలహాలు నా ఎదుగుదలకు ముఖ్య కారణమని గుర్తు చేశారు. ఇప్పటి వరకు నేను ఏనాడు విధుల నిర్వహణలో అలసత్వం చూపలేదని వివరించారు. భవిష్యత్తులో కూడా నేను నిబద్ధతతో విధులు నిర్వహిస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు.

# జైలు నుంచి శశికళ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం పార్టీని సీఎం పళనిస్వామి, డిప్యూటీ సీఎం పనీర్‌సెల్వం నడిపిస్తున్నారు. 2021 ఎన్నికల్లో సీఎం అభ్యర్థి పళనిస్వామి అని పనీర్‌సెల్వం ప్రకటించారు. అదే రోజు శశికళకు చెందిన ఆస్తులను అటాచ్ చేస్తున్నట్టు ఐటీ శాఖ ప్రకటించడం గమనార్హం.

నాలుగైదు రోజుల్లో ఆస్పత్రి నుంచి డిశ్చార్జి

కరోనా బారినపడ్డ శశికళ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని బెంగళూరు విక్టోరియా ఆస్పత్రి వైద్యులు స్పష్టం చేశారు. మరో నాలుగైదు రోజుల పాటు శశికళ ఆస్పత్రిలోనే ఉంటుందని ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ తెలిపారు. డిశ్చార్జి విషయంపై కుటుంబ సభ్యులు వైద్యులతో చర్చిస్తున్నారు.

# కూరగాయలు కొనేందుకు ప్రభుత్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేస్తామని రైతులకు సీఎం హామీ ఇచ్చారు. మార్కెట్ విస్తరణ కోసం 14 ఎకరాల భూమిని చిన్నతిమ్మాపూర్ గ్రామపంచాయతీ నుంచి తక్షణమే సేకరించాలని అధికారులకు సీఎం ఆదేశాలిచ్చారు. చిన్న తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి 4 కోట్లు కేటాయిస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. కార్యక్రమంలో సీఎం వెంట రైతుబంధు రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, కలెక్టర్ వెంకట్రామిరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, ఏఎంసీ చైర్మన్, టీఆర్ఎస్ నాయకులు, రైతులు, తదతరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులు, హైవే ప్రాజెక్టుల పై సీఎస్ తో ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్

(మొదటి పేజీ తరువాయి)

సాధించిన పురోగతిని కేంద్ర ప్రభుత్వం అభినందించింది. భూసేకరణ, పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం అద్భుతమైన పురోగతి సాధించిందని కేంద్ర రవాణా కార్యదర్శి ఎ.గిరిధర్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, రవాణా, రహదారులు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి సునీల్ శర్మ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి రిజ్వీ, ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ సంచాలకులు డా.ప్రీతి మీనా మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 28, జనవరి 2020

# తెలుగు వర్శిటీకి పాల్కురి పేరు

తెలుగు విశ్వవిద్యాలయానికి కొత్త పేరు తిరిగి వార్తలలోనికి వచ్చింది. ఈ మధ్య సురవరం ప్రతాపరెడ్డి 125వ జయంతి సందర్భంగా కేటీఆర్, ఇతర నాయకులు పాల్గొన్న సభలో ఈ ప్రస్తావన కొందరు నాయకులు తెచ్చారు. దానికి కేటీఆర్ సూటిగా సమాధానం ఇచ్చినట్లు వార్త రాలేదు. అయితే తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని దానికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆదేశించినట్లుగా వార్త వచ్చింది. దీన్ని పురస్కరించుకొని ఒక చర్చ అవసరం. సురవరం ప్రతాపరెడ్డి నిస్సందేహంగా అమూల్యమైన సేవ చేశారు. నాటి నిజాం పాలనలో అసలు తెలంగాణలో కవులు ఉన్నారా అని కొందరు కనుబొమ్మలు ఎగురవేసిన సందర్భంలో గోల్కొండ పత్రికలో తెలంగాణ కోసం ఒక అస్తిత్వ సమరాన్ని చేసిన మహనీయుడు, సాహితీవేత్త, పరిశోధకుడు పాత్రికేయుడు సురవరం. తెలంగాణ కవుల చరిత్రకు ఆయనే బీజం వేశాడు. తెలంగాణ అస్తిత్వానికి ఆత్మ గౌరవానికి ఆయన చేసిన సాహిత్య సేవ గట్టి బలాన్ని ఇచ్చింది. అది నేటికీ ఏ నాటికీ మరువలేనిది. ఆయన 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర' గ్రంథం ఆయన పరిశోధనా పటిమకు తార్కాణం. ఆయన పేరును ఒక పెద్ద విద్యాసంస్థకు లేదా ఒక విశ్వవిద్యాలయానికి పెట్టి గౌరవించడంలో రెండో అభిప్రాయం ఉండవలసిన అవసరం లేదు. తెలుగు భాషకు ఎంతో సేవచేసిన, చేస్తున్న మన హైదరాబాదులోనే ఉన్న తెలుగు అకాడమీకి సురవరం వారి పేరు పెట్టవచ్చు. లేదా మరొక విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టవచ్చు. కాని తెలుగు విశ్వవిద్యాలయానికి ఇంతకన్నా అత్యధికంగా శతాబ్దాల తరబడి నిలిచి ఉన్న మహాకవి పేరు పెట్టడమే సముచితంగా ఉంటుంది. ఆంధ్ర వారు రాజమహేంద్రవరంలో కొత్తగా ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయానికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అని పేరు పెట్టారు. అదే విధంగా కడపలో విశ్వవిద్యాలయం కొత్తగా ఏర్పాటు చేసినప్పుడు అక్కడి ప్రాంతం వాడైన మహాకవి యోగివేమన పేరుపెట్టారు. ఈ రెండూ చాలా గొప్ప నిర్ణయాలు అని తప్పక చెప్పాలి. తెలుగు విశ్వవిద్యాలయం తెలుగు భాషా సాహిత్యాలకు అందునా నేడు తెలంగాణ సాంస్కృతిక చారిత్రక నేపథ్యంతో కొన్ని శతాబ్దాల వరకూ పనిచేయవలసిన సంస్థ. ఇలాంటి సంస్థకు కొన్ని శతాబ్దాలుగా సాహిత్య రంగంలో నిలిచి ఉన్న తెలంగాణ చరిత్రకు వెలుగు దివ్వెగా ఉన్న మహాకవి, తెలుగులో స్వతంత్ర కావ్యం రాసిన ఆదికవి పాల్కురికి సోమనాథుడి పేరు పెట్టడం ఎంతైనా సమంజసంగా ఉంటుంది. లేకుంటే ఆ స్థాయి మహాకవి తెలుగు వారి చారిత్రక సంతకం మన నేలకే వెలుగు దివిటీ బమ్మెర పోతన పేరునైనా తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టాలి. పాల్కురికి కేవలం మహాకవి మాత్రమే కాదు. సర్వ కులాల బడుగు వర్గాల భక్తుల జీవిత భక్తి చరిత్రలు రాసిన సామాజిక చింతనాపరుడు సర్వసమతా ధర్మ ప్రతిష్ఠకు పాటు పడిన మహా సంస్కర్త. కాబట్టి పాల్కురికి సోమనాథుని పేరు తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టడమే చాలా సమంజసంగా ఉంటుంది. బమ్మెర పోతన పేరు కూడా తెలంగాణ రాష్ట్రం వచ్చిన ఇంతకాలం తర్వాత కూడా ఒక విశ్వవిద్యాలయానికి పెట్టక పోవడం ఆశ్చర్యం కలిగించే విషయమే. నల్గొండలో విశ్వవిద్యాలయం వచ్చినప్పుడు బమ్మెర పోతన పేరు పెట్టాలని నేను ప్రస్తావించాను. కాని ప్రయోజనం లేకపోయింది. తెలంగాణ ప్రభుత్వం నేటికైనా ఈ విషయం పైన దృష్టి సారించాలని మన గడ్డకు చిరకీర్తియైన పాల్కురికి సోమనాథుడు, బమ్మెర పోతనల పేర్లు విశ్వవిద్యాలయాలకు పెట్టాలని నేను ప్రతిపాదిస్తున్నాను. సురవరం వారి పేరు కూడా ఒక పెద్ద భాషా సాహిత్య సంస్థకు పెట్టాలి. తెలుగు విశ్వవిద్యాలయ స్థాపన నేపథ్యాన్ని క్లుప్తంగా గమనించినా ఈ విషయ ప్రాధాన్యం మనకు అర్థం అవుతుంది. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో 1985లో తెలుగు భాషా సాహిత్యాలు సర్వముఖాలుగా ఉన్న సంస్కృతీ వికాసానికి ఉద్దేశించిన తెలుగు విశ్వవిద్యాలయం. నేటికి మూడు దశాబ్దాలు దాటింది. తెలంగాణ నాది, రాయలసీమ నాది, సర్కారు నాది, నెల్లూరు నాది అని పలికిన ఆవేశ పూరితుడైన కళాకారుడు ఎన్టీయార్ మూడు తెలుగు ప్రాంతాలలో తెలుగు విశ్వవిద్యాలయం ఉండాలనే బలమైన కాంక్షతో శ్రీశైలం, రాజమండ్రి, హైదరాబాదులో విశ్వవిద్యాలయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సుదీర్ఘ కాలం జీవించవలసిన విశ్వవిద్యాలయానికి మాత్రం ఇది ఇంకా బాల్యావస్థ కావచ్చు. దరిమిలా తెలుగు విశ్వవిద్యాలయం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంగా పేరు మార్చుకుంది తెలుగు రాష్ట్రావిర్భావం కోసం అసువులర్పించిన మహనీయుని పేరు పెట్టుకోవడం ఆనాడు మంచి ఆహ్వానిత చర్చగా మిగిలింది. ఇతరేతర కారణాలతో ప్రాంతీయ అసమానతలకు గురైన తెలుగు జాతి అంతకు ముందున్న రెండు రాష్ట్రాల స్థితికి వెనక్కు వెళ్ళి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలుగా ఏర్పడింది. ఈ నేపథ్యంలో తెలుగు విశ్వవిద్యాలయం కూడా రెండుగా విడిపోయే పరిస్థితి వచ్చింది. 10వ షెడ్యూలులోనికి చేరి ఇది ఉమ్మడి జాబితాలో ఉన్నా కూడా తెలంగాణ ప్రభుత్వం ఈ విశ్వవిద్యాలయం హైదరాబాదులోను వరంగల్‌లోను ఉన్న ప్రాంగణాలు తమవే అని తెగేసి చెప్పింది. దీని ప్రధాన పాలన విభాగం హైదరాబాదులో ఉన్న కారణాన ఆంధ్ర ప్రాంతంలో ఉన్న ప్రాంగణాలకు వారు వేరే పరిపాలన వ్యవస్థని ఏర్పాటు చేసుకొని దాన్ని మరొక తెలుగు విశ్వవిద్యాలయంగా వ్యవస్థీకరణ చేసుకోవలసి ఉంది. అది ఇంకా పూర్తిగా జరగలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణలో ఉన్న తెలుగు విశ్వవిద్యాలయానికి కొత్త బాధ్యతలు ఏర్పడ్డాయి. అది తెలంగాణ సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, కళలు, జానపదం, నాటక రంగం ఇలా బహుముఖాలుగా ఉన్న అధ్యయనాలను చేపట్టి పరిశోధనలు చేయవలసి ఉంది. ఆయా విషయాలపై పుస్తక ప్రచురణలను తేవలసి ఉంది. వినూత్నమైన కోర్సులను వివిధ విద్యలను అందించవలసి ఉంది. తెలంగాణకు తెలుగు విశ్వవిద్యాలయం ప్రత్యేకంగా ఏర్పడిన నేపథ్యంలో పేరు మార్పు తప్పని అవసరమే. అయితే నల్గొండలో వచ్చిన ఒక విశ్వవిద్యాలయానికి పోతన పేరు పెట్టాలని అప్పట్లో అనుకున్నప్పుడు ఒక వర్గం ప్రజలనుండి వ్యతిరేకత వచ్చింది. అది అంత పట్టించుకోవలసిన వాదం కాదు. కారణం, నాటి సామాజిక పరిస్థితులలో ప్రజల నమ్మకాల వ్యవస్థలపైన ఆధారపడి చేసిన ఆలోచనలు అందులో ఉంటాయి. బమ్మెర పోతనని కీర్తించినంత మాత్రాన భాగవతంలో ఉన్న నేటికి సరిపడని సామాజిక విలువలని పాటించమని అర్థం కాదు. పోతన గొప్పతనం దీనివల్ల కించిత్తు కూడా తగ్గదు. మహాభాగవత రచనలోని భాషాపరమైన సాహిత్యపరమైన విలువలు నేటికీ తరిగేవి కావు. ఈ నేటి కాలపు విమర్శలవల్ల నష్టం లేదు. బమ్మెర పోతన పేరు తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టడంలో ఏ మాత్రం తప్పు లేదు. ఇక ప్రతాపరెడ్డి వంటి ఉన్నత పరిశోధకుడి పేరును ఒక ఉన్నత పరిశోధన సంస్థకు పెట్టవచ్చు. తెలంగాణలో అత్యున్నత పరిశోధన సంస్థ ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీ అండ్ రీసెర్చి సెంటర్ ఉంది దానికి ప్రతాపరెడ్డి పేరు పెట్టవచ్చు. లేదా కొత్తగా వచ్చిన మరొక విశ్వవిద్యాలయానికి కూడా పెట్టవచ్చు. తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమన, బమ్మెర పోతన తెలుగు విశ్వవిద్యాలయం అనడం కన్నా మంచి పేర్లు ఉంటాయని నేను అనుకోను. తెలంగాణ వ్యక్తిగా తెలుగు పరిశోధకుడుగా నేనీ ప్రతిపాదన చేస్తున్నాను. దీన్ని తెలంగాణ ప్రభుత్వం వారు ఆమోదించాలని కూడా వినయపూర్వకంగా అభ్యర్థిస్తున్నాను.

# గుస్సాడీ నృత్యానికి గౌరవం



గుస్సాడీ నృత్య గురువు, కళాకారుడు కనకరాజుకి కేంద్రప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రదానం చేసింది. ఈయన కొమురం భీం జిల్లా, జైనూరు మండలం, మార్లవాయి గ్రామ నివాసి. అక్కడే ప్రభుత్వ హాస్టల్‌లో వంటవాడుగా, దినసరి జీతగానిగా (టెంపరరీ) పనిచేస్తున్నారు. ఈ హాస్టల్ ఐటిడిఏ ఆధ్వర్యంలో నడుస్తోంది. ఆయన తండ్రి పేరు కనక రాము. తల్లి రాజుబాయి. కనకరాజు వయసు సుమారు డెబ్బై ఏళ్ళు. ఈయన ఒక పేద గోండు, ఆదివాసీ కుటుంబంలో పుట్టారు. ఆయనకి పదిమంది సంతానం. గుస్సాడీ నృత్యం గోండుల పారంపరిక సామూహిక నృత్యం. గోండు గిరిజనుల సాంప్రదాయిక నృత్యంపై పట్టు సాధించారు. వందలాది ప్రదర్శనలు ఇచ్చారు. ఎంతోమందికి గుస్సాడీ నృత్యం నేర్పించిన గురువు. తలమీద వందలాది నెమలి ఈకలతో తయారుచేసిన టోపీ ధరించి, చేతిలో రోకల్ అనే కర్రను పట్టుకుని, బండారు నంచి నడుముకి చుట్టి, నడుముకి పులిచర్మం ధరించి ప్రత్యేక ఆహార్యంతో నృత్యం చేస్తారు. అయితే ఈ నృత్యం ఎవరికి తోచినట్లు వారు చేస్తారు. అది గమనించి కొందరు గోండు పెద్దలు తెలంగాణ గోండి ఆదివాసీలలో మొదటి ఐఏఎస్ సాధించిన మడావి తుకారాం వంటి వారు గుస్సాడీ నృత్యశైలికి ఒక రూపాన్ని తీసుకురావడానికి 1980లో ప్రయత్నం చేశారు. అప్పుడు కనకరాజు కూడా తనవంతు సహకారం అందించారు. ఆ తరువాత ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్‌లో ఈ గుస్సాడీ నృత్యం ట్రూపు పాల్గొన్నది. దానికి రాజు లీడర్. అలా 'గుస్సాడీ రాజు'గా అతను ఆ ప్రాంతంలో పేరు పొందారు. ఇందిరాగాంధి, జైల్‌సింగ్, అబ్దుల్ కలాం వంటి సుప్రసిద్ధుల ముందు తన కళను ప్రదర్శించి మెప్పు పొందారు. వేల నెమలీకల టోపీని, గుస్సాడీ ఆహార్యం పెద్దలకు బహూకరించాడీయన. ఆ తరువాత గుస్సాడీ నృత్యానికి ఒక శైలిని ఏర్పరచడంలో రాజు కృషి చేశారు. గోండీ సంస్కృతిపై సినిమా సంస్కృతి, ఇతర నృత్యశైలులు దాడి చేస్తున్న సమయంలో రాజు గుస్సాడీ లేదా ధింసా నృత్యానికి గౌరవం తీసుకువచ్చారు. గుస్సాడీ నృత్యం చాలా ప్రాచీన నృత్యరూపకం. దానిని పరిరక్షించి, ఆ నృత్యానికి ప్రజాదరణ కల్పించినవాడు రాజు. మాస్టర్ కనకరాజు సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం ఆర్ట్స్ విభాగంలో పురస్కారం అందించింది. ఒక ఇంటర్వ్యూలో తనకు లభించిన ఈ గుర్తింపు వల్ల తన కష్టాలు గట్టెక్కుతాయని, ఆర్థికంగా నిలదొక్కుకోగలనని ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు కనకరాజు. కళను బతికించాలంటే కళాకారుడు బతకాలి. ఆదివాసీ కళలకు, నృత్యాలకు, సంగీత వాద్యాలకు, వాగ్గేయకారులకు మరిన్ని పురస్కారాలు లభించాలి. తద్వారా వారి సంస్కృతి కాపాడబడుతుంది అని చాలామంది కళాభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 55 ఏళ్ళుగా గుస్సాడీ నృత్యాన్ని ప్రదర్శిస్తూ, నేర్పుతూ వస్తున్న 'రాజు', ఈ నృత్యానికి దేశవ్యాప్తంగా 'గుర్తింపు'ని కూడా తెచ్చారు. కనకరాజుకు పద్మ పురస్కారంతో ఎనిమిది రాష్ట్రాలలో ఉన్న గోండి ఆదివాసీ నృత్యానికి గౌరవం లభించినట్లుగా భావిస్తున్నారు. గుస్సాడీ నృత్యంలో వాయించే సంగీత వాద్యాలను గోండులే వాయిస్తారు. ఆ సంగీత లయకు అనుగుణంగా లయబద్ధంగా కదులుతూ చేసే నృత్యం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆడియెన్స్‌కి ఆనందం కలిగిస్తుంది. వారు చేసే కదలికలు ఎంతో హుందాగా ఉంటాయి. గుస్సాడీ నృత్యానికి 'వన్నె' తెచ్చిన కనకరాజు ఆర్థిక స్థాయిలో మార్పు వస్తే బాగుంటుందని మార్లవాయి గ్రామ గోండు ప్రజలు భావిస్తున్నారు. స్థానికంగా ఐటిడిఏ అధికారులు ఆయనను ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆదివాసీ కళలు, సంస్కృతులను కాపాడాలని ప్రజలు ఆశిస్తున్నారు. వారి సంగీతం, సంగీతవాద్యాలపై శ్రద్ధ చూపాలని, వాటిని భవిష్యత్ తరాలకు అందించే దిశగా ఆలోచనలు చేయవలసిన సమయం వచ్చిందని ఈ సందర్భంగా నొక్కి చెబుతున్నారు. ఒక వంటవానిగా పనిచేసేవాడు పద్మశ్రీ గౌరవం పొందడం కళారంగంలో సాధ్యం అని నిరూపించిన కనకరాజుకి అభినందనలు! ఇప్పటికీ ఆరోగ్యం సహకరించినప్పుడల్లా పోయి పిల్లలకి ఆహారం వండిపెడుతూ ఆ నాలుగు డబ్బులతో తన కుటుంబసభ్యుల ఆకలి తీరుస్తున్నారు. మరోవైపు ఆదివాసీ కళారంగానికి తన వంతు సేవ చేస్తున్నారు. ఐతే తమ పొట్ట కోసం ఇంకా పాకులాట ఆగలేదు. ఇప్పటికైనా తన వృద్ధాప్యంలో లభించిన ఈ గుర్తింపు బుక్కెడు బువ్వ పెడుతుందని ఆశిస్తున్నాడాయన. అలా ఆశపడే కనకరాజు జీవితంలో మార్పు ఏమైనా వస్తుందా అనేది ప్రశ్న. ఆదివాసీ కళా సాహిత్య సంస్కృతుల్ని కూడా వాడుకుంటున్నాం. కాపాడుకోవడం లేదు. ఆ గుర్తింపు, గౌరవం వారికి అన్నం పెట్టదని గమనిస్తేనే ఏం చేయాలో తెలుస్తుంది. రాష్ట్ర, కేంద్ర సంగీత నాటక అకాడమీలు గుర్తించనప్పుడు పద్మ అవార్డు రావడం విచిత్రం. అనేక గుర్తింపులు, ఆర్థికంగా ఉన్నతస్థాయిలో ఉన్న కళాకారులకే అవార్డులు, రివార్డులు ఇస్తే ఒరిగేదేమీ లేదు. ఇలాంటి కళాకారులు ఈ నేలమీద ఉన్నారనే ఇంగితం లేని పాలకవర్గాల సాంస్కృతిక శాఖలు తలదించుకునేలా చేసిన ఈ గౌరవం ఏమైనా ఆలోచింపజేస్తుందా? చూడాలి.

# విస్తరిస్తున్న అసమానతల వైరస్

ప్రపంచ కుబేరులు, వారి రాజకీయ ప్రతినిధులు, బ్యాంకర్లు స్విట్జర్లాండ్ లోని పర్వతప్రాంత విడిది దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యుఇఎఫ్) పేరుతో సమావేశమైన రోజునే అంతర్జాతీయ చారిటీ ట్రస్టు 'ఆక్స్‌ఫామ్' విడుదల చేసిన నివేదిక అనేక చేదు నిజాలను బయటపెట్టింది. కరోనా మహమ్మారి కరాళనృత్యం చేస్తున్న తరుణంలో భారతదేశం లోని వందమంది శతకోటీశ్వరుల వద్ద రూ.12,97,822 కోట్ల మేర అదనపు సంపద పోగు పడింది. ఈ సంపదను 13.8 కోట్ల మంది నిరుపేద భారతీయులకు పంచితే ఒక్కొక్కరికి 94,045 రూపాయలు చొప్పున వస్తుంది. మరీ దిగ్భ్రాంతిగొలిపే అంశమేమిటంటే దేశంలోనే అత్యంత సంపన్నుడైన రిలయన్స్ అధినేత ముఖేష్ అంబాని సంపాదన ఒక గంటకు రూ.90 కోట్లు. ఒక్క చెమట చుక్క కూడా రాల్చని ఈ అపర కుబేరుడు ఒక సెకనులో ఆర్జించిన డబ్బును అంతగా నైపుణ్యం లేని ఒక సాధారణ కార్మికుడు సంపాదించాలంటే కనీసం మూడు సంవత్సరాలు పడుతుందట. అదే ఒక గంటలో అంబానీ సంపాదించినదాన్ని అందుకోవాలంటే పది వేల సంవత్సరాలు పడుతుందట. ఒక వైపు కోట్లాదిమంది పేదలు బతుకు భారమై ఈసురోమని అంటుంటే మరోవైపు అపర కుబేరుల వద్ద సంపద గుట్టలు గుట్టలుగా పోగుపడుతున్నది. ఈ అసమానతల వైరస్ కరోనా మహమ్మారి కంటే ప్రమాదకరమైనదని ఆక్స్‌ఫామ్ చేసిన హెచ్చరిక వాస్తవ పరిస్థితికి తగినట్టుగా ఉన్నది. కరోనా వైరస్ విజృంభిస్తున్న కాలంలో అంటే గత మార్చి నుండి ఇప్పటివరకు ప్రభుత్వం అనుసరించిన విధానాలు ఈ అసమానతలకు ఎలా ఆజ్యం పోశాయో ఇప్పటికే అనేక రిపోర్టులు, సర్వేలు తెలియజేశాయి. దేశంలోని అత్యంత కుబేరులుగా ఉన్న మొదటి 11 మంది ఆర్జించిన సంపదపై ఒక శాతం పన్ను విధించినా, ఆ డబ్బుతో జనఔషధి మందులను పేద, మధ్యతరగతి ప్రజలకు చాలా చౌకగా అందుబాటులో ఉంచవచ్చు. కరోనా సమయంలో విధించిన లాక్‌డౌన్ మూలంగా ఒక్క ఏప్రిల్ నెలలోనే గంటకు లక్షా డెబ్బై వేల మంది సాధారణ పౌరులు ఉపాధి కోల్పోయారు. ఆ సమయంలో శత కోటీశ్వరుల వద్ద సంపద 35 శాతం మేర పెరిగినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఉపాధి లేక, ఆకలి దప్పులను తట్టుకోలేక వలస కార్మికులు కాలినడకన వందలవేల కిలోమీటర్లు ప్రయాణం సాగిస్తే వారిని ఆదుకోడానికి ఎలాంటి సహాయక చర్యలూ చేపట్టని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మాత్రం దండిగా లాభాలు చేకూర్చేందుకు పలు రాయితీలు ఇచ్చింది. ఆత్మ నిర్భర్ భారత్ పేరుతో ప్రకటించిన రూ. 20 లక్షల కోట్ల ప్యాకేజీలో అసంఖ్యాక ప్రజానీకానికి వెచ్చించింది రూ. రెండు లక్షల కోట్లు మాత్రమే. తక్కినదంతా బడా కార్పొరేట్ల బొక్కసాలు నింపడానికే సరిపోయింది. ఇది చాలదనట్టు రైల్వే, విమానాశ్రయాలు, ఓడరేవులు, బొగ్గు గనులు వంటి కీలకమైన రంగాలను ప్రైవేటుకు ధారాదత్తం చేసేందుకు పూనుకుంది. పెట్టుబడిదారుల దోపిడీ యథేచ్ఛగా సాగించేందుకు వీలుగా 44 కార్మిక చట్టాలను చుట్టచుట్టి నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించేసింది. ఇంకోవైపు దేశంలో 60 శాతం మందికి జీవనాధారంగా ఉన్న వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు అత్యంత నిరంకుశంగా మూడు వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చింది. విద్య, ఆరోగ్యం వంటి మౌలిక రంగాలపై ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించింది. ఆర్థిక అసమానతలు ఇంతగా పెరిగిపోవడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ ముదనష్టపు విధానాలే కారణం. నయా ఉదారవాద విధానాలు అనుసరించిన చోటల్లా ఆర్థిక అసమానతలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. ప్రపంచంలో అతి పెద్ద తిమింగలాలైన వాల్‌మార్ట్, షెల్, యాపిల్ వంటి పది బహుళ జాతి కంపెనీల ఆదాయం ప్రపంచంలోని నూట ఎనభై దేశాల్లో ప్రభుత్వాలు ఆర్జించే ఆదాయంతో సమానం. ఈ సంపదనంతా సమాజ పరం చేసిననాడు పేదరికం, ఆకలి, నిరుద్యోగం వంటి సమస్యలను పారదోలవచ్చు. సకల అనర్థాలకూ మూలమైన నయా ఉదారవాద విధానాలకు ప్రపంచవ్యాపితంగా ప్రతిఘటన పెరుగుతున్నది. కరోనా తరువాత ఈ ప్రతిఘటన మరింత వేగం పుంజుకున్నది. స్వాతంత్ర్యానంతర భారత దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న రైతాంగ ఉద్యమాన్ని ఈ నేపథ్యంలోనే చూడాలి. ఆర్థిక అసమానతలు అనే ఈ వైరస్‌కు మూలమైన నయా ఉదార విధానాలను వెనక్కి తీసుకునేందుకు పెట్టుబడిదారీ ప్రభుత్వాలు అంగీకరించవు. వాటిని తిప్పికొట్టేందుకు ప్రజా పోరాటాలను ఉధృతం చేయడమే మార్గం.

## 80 మంది చిన్నారులకు కానుకలు అందజేత



కుత్బుల్లాపూర్( ప్రజాపాలన ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వినాయక నగర్ లో కృపా ప్రార్ధన మందిరం వారు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కె.పి.విశాల్ గౌడ్ , చిన్న పిల్లల కోసం ఏర్పాటు చేసిన క్రిస్మస్ కానుకలను, 80 మంది చిన్నారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్ వెంకట్, 132 డివిజన్ పాస్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాస్టర్ కె. స్మిత్ బాబు, పాస్టర్ వెల్సెంట్, పాస్టర్ చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

## సంచార ఏటిఎంను ప్రారంభించిన వనమా



మధిర,జనవరి 27, ప్రజాపాలన :భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రజా పాలన : సుజాతనగర్ లో ఏజెన్సీ, నాన్ ఏజెన్సీ ల సమస్యలపై రైతులు, స్థానిక ప్రజలతో సమావేశంలో పాల్గొని చర్చించి, అనతరం డీసీసిబి సంచార ఏటిఎం ను బిప్రారంభించిన ఎమ్మెల్యే వనమాసుజాత నగర్ లో ఏజెన్సీ, నాన్ ఏజెన్సీ సమస్యలపై రైతులు, స్థానిక ప్రజలతో సమావేశమై చర్చించి, అనంతరం డిసిసిబి సంచార %ూవీ% ను ప్రారంభించిన గౌరవనీయులు కొత్తగూడెం ఎమ్మెల్యే శ్రీ వనమా వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ నాయకుడు వనమా రాఘవేందర్ రావు, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీ బత్తుల వీరయ్య, జెడ్పీటీసీ బిందు చోహన్, ఎంపీపీ భూక్యా విజయలక్ష్మి, వైస్ ఎంపిపి అనిత రామనాధం, రైతు సమన్వయ కమిటీ సభ్యుడు శ్రీ బాగం మోహన్ రావు, ఎంపీటీసి లు, సర్పంచులు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు,% నాగరాజు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగం పిచ్చిరెడ్డి మరియు స్థానిక టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతు సంఘం నాయకులు, రైతులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాబోయే పట్టభద్రుల ఎన్నికలలో టీ ఆర్ ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పండి

**బెజవాడ రవి సిపిఐ పట్టణ కార్యదర్శి**



మధిర,జనవరి 27, ప్రజాపాలన :గత 30 నెలలుగా ఎదురు చూస్తున్న పీ ఆర్ సీ రిపోర్ట్ ను చూసి తెలంగాణ లోని ఉద్యోగ ఉపాధ్యులు,పెన్షనర్లు తీవ్ర నిరాశకు గురైన్నారు. తొలి తెలంగాణా పీ ఆర్ సీ ఇంత దరిద్రంగా ఉంటదని బహుశా వీరు ఎవరూ ఊహించి వుండరు. ఎవరి ఊహకు చిక్కకుండా ఉండటమే కేసీఆర్ గారి నైజం.అందుకే మిత్రులారా మిమ్ములను ఇంతగా నిరుత్సాహనిక గురిచేసిన వారికి రిటర్న్ గిఫ్ట్ గా రాబోయే %మీాజ% ఎన్నికలలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు అందరూ కలసి టీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్ధిని చిత్తుగా ఓడించి ప్రశ్నించే గొంతుక గా మేముందుకు వస్తున్న వామపక్షాలు బలపరచిన అభర్థి జయసారధి రెడ్డి గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించడం ద్వారా ఈ ప్రభుత్వ పెద్దలకు గుణపాఠం చెప్పాలని కోరుకుంటున్నాను.

## డీడీ మాటను ఉపసంహరించుకోవాలి



మధిర,జనవరి 27, ప్రజాపాల న :రెన్యూవల్ విద్యార్థులను మాత్రమే హాస్టల్లోతీసుకోవాలి అన్న డీడీ మాటను ఉపసంహరించుకోవాలని ఒక ప్రకటనలో జిల్లా అధ్యక్షుడు డిమాండ్ చేశారు. డీడీ ప్రకటించిన ప్రకారం రెన్యూవల్ విద్యార్థుల ను మాత్రమే హాస్టల్లో తీసుకోవాలనే మాటను ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వడ్రాణపు మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భం గా మాట్లాడుతూ లికరోన నేపధ్యంలో ఇప్పటికే స్కూలు లేక విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారింది.. ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని, వారు జీవన ఉపాధి కోల్పోయి వారికి పూట గడవడమే కష్టంగా ఉందని, వారి పిల్లల నిత్యవసర సదుపాయాలను చూసుకోవడం భారంగా మారిందని,ఇలాంటి సమయంలో పిల్లలను హాస్టల్లో ఉంటే వారికి ప్రభుత్వం కనీసలి లివసతులు కల్పిస్తుందని భావిస్తున్న తరుణంలో లిహాస్టల్లో కొత్తవారికిలిచోటు లేకపోవడం వల్లలి లివిద్యార్థులులి లిఇంకా నష్టపోయే అవకాశం ఉంది.. , ఇలాంటి పరిస్థితుల్లో హాస్టళ్లలో వసతులు లేక విద్యార్థులను తల్లిదండ్రులుచదివే మానేసే పరిస్థితుల్లోకి నెలకొంటుందని అన్నారు, గురుకులాలను చూసినట్లయితే నాలుగువందల నుంచి ఐదువందల పైగా విద్యార్థులు ,అది అద్దె భవనంలో ఉంటున్నారు వారికి లేని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్, హాస్టల్లో ఉండే వారికి రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ అవసరమా.?లి.. లిఅని ప్రశ్నించారు.అందుకే రెన్యూవల్ విద్యార్థులను మాత్రమే చేర్చుకోవాలని, కొత్తవారిని తీసుకోవద్దని సూచించిన డీడీ గారి మాటను వెనక్కు తీసుకోవాలి ఎస్ఎఫ్ఐ తరఫున డిమాండ్ చేస్తున్నాం.

# ప్రముఖ భగవద్గీత గాయకుడు లక్ష్మణ రావు అకాల మృతికి మద్దెల శివ కుమార్ బృందం సంతాపం

### భగవద్గీత లక్ష్మణరావు మృతి కళారంగానికి తీరని లోటు

### అభ్యుదయ కళా సేవ సమితిలి జిల్లా అధ్యక్షుడు మద్దెల శివ కుమార్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 27, ప్రజాపాలన:స్వర్గీయ ఘంటసాల ఆలపించిన భగవద్గీత పద్యాలను తెలంగాణ రాష్ట్రం మొత్తంలో అత్యద్భుతంగా హృద్యంగా ఆలపించే ఏకైక భగవద్గీత గాయకుడు కళాకారుడు మేడిది లక్ష్మణ రావు మృతి కళా రంగానికి తీరని లోటని ప్రముఖ కళాకారుడు అభ్యుదయ కళా సేవా సమితి జిల్లా అధ్యక్షుడు మద్దెల శివ కుమార్ ఉద్ఘాటించారు....27. 01. 2021 నాడు ఎన్ కె నగర్ లోని తన స్వగృహంలో గుండెపోటుతో అకాల మరణం చెందిన లక్ష్మణరా వు గృహానికి మద్దెల తన కళా బృందం తో స్వయంగా వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. స్వర్గీయ లక్ష్మణ రావుకు 60 సంవత్సరాలు భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు .చిన్న కుమార్తె జన్మతః వికలాంగురాలిగా ఉన్నది లక్ష్మణ రావు ది నిరుపేద కుటుంబం లక్ష్మణరావు ప్రైవేటుగా ఉద్యోగం చేసేవాడు .స్వర్గీయ లక్ష్మణరావు భగవద్గీత లోని అన్ని పద్యాలను అలవోకగా మధురంగా ఆలపించిన వాడని అంతే గాక వాటిని ఆంగ్లంలోకి తర్జుమా చేసి కూడా మధురంగా ఆలపించే వాడని ఆ విధంగా తన ఇంటి పేరునే భగవద్గీత లక్ష్మణరావు గా మార్చుకున్న గొప్ప కళాకారుడిని మద్దెల ప్రశంసించారు .నిరుపేద అయిన గొప్ప కళాకారుడు స్వర్గీయ లక్షణ రావు కుటుంబానికి అభ్యుదయ కళా సేవాసమితి అండగా నిలబడి ఆదుకుంటుందని అదేవిధంగా ఎన్ కె నగర్ లోని పెద్దలు రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు కూడా ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకొని అండగా నిలవాలని మద్దెల ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు .ఈ నివాళి కార్య క్రమంలో మద్దెల తో పాటు సంఘ సభ్యులు






సింగర్ ఆఫ్ సింగరేణి అపర బాలు అల్లి శంకర్ గౌరవా ధ్యక్షులు ప్రముఖ సంగీత దర్శ కులు మారపాక కృష్ణస్వామి ఉపాధ్యక్షులు సినీనటులు టి ధనరాజ్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కళాకారులు విద్యాసాగర్ సంఘ సలహాదారులు ప్రముఖలి న్యాయ వాది అబ్దుల్ రజాక్ అంతో టి పాల్ చంద్రగిరి గోపీచంద్ సబ్బవరపు మధుసూదన్ చిన్ని మందా హనుమంతు బొమ్మిడి మల్లికార్జున్ లావుడియా సత్యనారాయణ చారి సత్యం వార్డు సభ్యులు రాజకుమారి వాయిద్య కళాకారులు సిహెచ్ జాన్ రత్నం వై రాజలింగం బిక్కు లాల్ విజయ్ సంగీతరావు కుమార్ తదితరులు ఉన్నారు.

మద్దెల శివ కుమార్ ఎంఏ బీఈడీ

# పి.ఆర్.సి.కమిటీ రిపోర్ట్ పై భగ్గుమన్న ఉపాధ్యాయులు

మధిర,జనవరి 27, ప్రజాపాలన : మధిర మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పీఆర్సీ రిపోర్ట్ ప్రతుల దగ్ధంరిపోర్ట్ కు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పణలిఇంత హీనమైన రిపోర్ట్ పి.ఆర్.సి చరిత్రలోనే లేదుజిల్లా నాయకులు ఆర్.రంగారావు,ఆర్.బ్రహ్మారెఉద్యోగులు,ఉపాధ్యాయులను అవమానపరచే,ఆందోళన కలిగించే రీతిలో ఫిట్ వెంట్, తగ్గింపు,సి.పి.ఎస్ ఉద్యోగులపై అదనపు భారం.గత పి.ఆర్.సి లో 6 సంవత్సరాల క్రితం 43 శాతం ఫిట్ మెంట్ తీసుకుంటే ఇప్పుడు 7.5 శాతం రికమంయడమేంటఉద్యోగులు,ఉపాధ్యాయులు నిలదీతలి2015 రాష్ట్ర బడ్జట్ లక్షకోట్లు ఉన్నప్పుడు 43 శాతం ఇచ్చి ఇప్పుడు రాష్ట్ర బడ్జట్ 2 లక్షల కోట్లకు చేరుకుంటే 7.5 శాతం ఫిట్మెంట్ ఏంటి..? గత 6 సంవత్సరాల్లో నిత్యావసర సరుకులు పెరుగుదల మాటేంటి..? 30 నెలలు సమయం తీసుకుని 9 కోట్లు ఖర్చు పెట్టి మీరు వెలగబెట్టిన రిపోర్ట్ ఇదేనా అని ఉద్యోగుల నిలదీతలి.పక్క రాష్ట్రం లో గత 20 నెలలుగా 27 శాతం అధికంగా జీతాలు పొందుతున్న ఉద్యోగ,ఉపాధ్యాయులులి.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులకు 2018 జులై నుండి అంద వలసిన వేతన సవరణ కై ప్రభుత్వం 2018 మే నెల లో పి.ఆర్.సి రిపోర్ట్ కై నియమించిన లిబిస్వాల్ నేతృత్వం లోని కమిటీ రిపోర్ట్ ను సుదీర్ఘం గా 30 నెలల తర్వాతలి ఈ రోజు బహిర్గతం చేసింది.కమిటీ ఇచ్చిన రిపోర్ట్ లోని ఫిట్మెంట్,%ఎ.=ూ% తగ్గుదల ,సి.పి.ఎస్ ఉద్యోగుల పై భారం వంటి అంశాలపై నివేదికకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తం గా ఉద్యోగులు,ఉపాధ్యాయులు నిరసనకు దిగారులి





లిపి.ఆర్.టి.యు జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మధిర మండల కమిటీ ఆధ్వర్యంలోలి ఉపాధ్యాయులు ఆందోళనలు, నిరసనలకు దిగారు.స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం సర్కిల్ నందు లిరిపోర్ట్ ప్రతులను దగ్ధం చేశారులి.అనంతరం అక్కడనుండి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని కమిటీ రిపోర్ట్ ను సవరించాలని వినతి పత్రం అందజేశారు..ఈ సందర్భంగా లిజిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.రంగారావు,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్.బ్రహ్మ రెడ్డిలి మాట్లాడుతూ పి.ఆర్.సి రిపోర్టు చూసిన తరువాత నోట మాటలు రావడం లేదని ఇంత లిహీనమైన,హేయమైన రిపోర్ట్ ను పి.ఆర్.సి ల చరిత్రలో కానీ,30 సంవత్సరాల సర్వీస్ లో గానిలి చూడలేదని,ఉద్యోగులను,ఉపాధ్యాయులను లిఅవమాన పరిచే విధంగా,ఆందోళనకులి గురిచేసే విధంగా ఉన్న రిపోర్ట్ ను వెంటనే సవరించాలని,లేకపోతే భవిష్యత్ లో పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేస్తామమని హెచ్చరించారు.కార్యక్రమం లో లిమండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొమ్ము శ్రీనివాసరావు,పిల్లి.నరసింహారావు,రాష్ట్ర నాయకులు ఎల్.మోహన్ రెడ్డి,కె.జయరాజు,ఎన్.కె మదార్,నాయకులు బుసా కోటేశ్వర రావు,కొలగాని ప్రసాదరావు,సత్యనారాయణ రెడ్డి, సంగారావు, శ్యామలరావు, సి.హెచ్.వి రవి కుమార్,ఎం.డి రఫీ,జి.కిరణ్ కుమార్,ఎల్.అప్పారావు,ఆర్.రామారావు, మల్లెల శ్రీనివాసరావు, తెల్లమేకల శ్రీనివాసరావు,ఎన్.లూఖ్య తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మత్స్య కార్మిక ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయండి

మల్లాపూర్, జనవరి 27 ( ప్రజాపాలన ) : మల్లాపూర్ మండల పరిధిలోని పెద్దమ్మ ఆలయంలో మంగళవారం మండల ముదిరాజ్ మత్స్య కార్మిక అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో ఈ నెల28వ తేదీ గురువారం నాడు జిల్లా జగిత్యాలలో జరిగే ముదిరాజ్ మత్స్య కార్మిక ఆత్మ గౌరవ సభకు మల్లాపూర్ మండల ముదిరాజ్ సభ్యులు అధిక సంఖ్యలో అందరు తరలి రావాలనికోరుతూ, ముదిరాజ్ మత్స్య కార్మిక ఆత్మగౌరవ సభ కరపత్రల ఆవిష్కరణ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మల్లాపూర్ మండల ముదిరాజ్ మత్స్య కార్మిక అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్




ముదిరాజ్ మండల ఉపాధ్యక్షులు బొయినీ హన్మాండ్లు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఊరుమడ్ల చరణ్, బుస రాజేష్, మండల కన్వీనర్ ఊరుమడ్ల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి వెల్మల వినోద్, మండల కార్యదర్శి రొండ్ల నరేష్, నందగిరిగంగాధర్, బొయిని నాగరాజ్, రానవెని మల్లేష్, పల్లె మధు, ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన 50 మంది యువత...

సారంగాపూర్, జనవరి 27 (ప్రజాపాలన): సారంగాపూర్ మండలం మ్యాదరం తండాకు చెందిన యువ నాయకులు సారంగాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. గ్రామానికి చెందిన భూక్య గోపాల్ తో పాటు 50 మంది యువత బీజేపీలో చేరడంతో పార్టీలోకి కండువా కప్పి వరుణ్ కుమార్ ఆహ్వానించారు. సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాకారం చేసుకున్నా యువత పరిస్థితి అగమ్యగోచరంగా తయారైదని ఆవేదన చెంది యువత మనోభావలతో అడుకుంటు కాలం గడుపుతున్న టీఆర్ఎస్ ప్రభుత్వం



పట్ల విసుగు చెందిన యువత తెరానకు చరమగీతం పాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెరుకు గంగారెడ్డి ఏశాల రాజు అజ్మీరా యాదయ్య నాయక్ అంజయ్య నాయక్ ముద్దం సతీష్ జంగిలి జగన్ పాల్గొన్నారు.

## 72 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్



మల్లాపూర్, జనవరి 27 ( ప్రజాపాలన ) :మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో 72 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా యువ గంగపుత్ర యూత్ చిట్టాపూర్ వారి ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ జరిగింది. ఇట్టి టోర్నీలో 20 జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. అర్బన్ స్టోర్ మెట్ పల్లి ఈ టోర్నీకి కో స్పాన్సర్ గా వ్యవహరించారు. వాలీబాల్ టోర్నమెంట్ లో వి.వి. రావుపెట్, భూషణ రావు పేట్ జట్లు ఫైనల్లో తలపడగా భూషణ రావు పేట్ జటు విజయం సాధించగా వి.వి రావు పేట్ రన్నరప్ గా నిలిచింది. ఈ టోర్నీకి ముఖ్య అతిధులుగా చిట్టాపూర్ గ్రామ సర్పంచ్ కడకుంట్ల సాయిలు హాజరై విజేతలకు టోపీని బహూకరించారు. సర్పంచి మాట్లాడుతూ క్రీడలు మనిషి ఆత్మవిశ్వాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మైస లక్ష్మి , సింగిల్ విండో చైర్మన్ నెరేండ్ల మోహన్, ఉప సర్పంచ్ అబ్బూరి నవీన్, యూవ గంగపుత్ర యూత్ సభ్యులు మరియు గ్రామంలోని అన్ని యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



జగిత్యాల, జనవరి 26 (ప్రజాపాలన): జగిత్యాల జిల్లా టి.యు.డబ్ల్యు.జె (ఐజెయూ) ప్రెస్ ఆధ్వర్యంలో 72వ గణతంత్ర దినోత్సవ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండ స్వామి రాజేందర్ రెడ్డి సుదీర్ రంజిత్ మహేష్ గొడిసెల రమేష్ శోభన్ శ్రీనివాస్ నరేష్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అండగా ఉంటా

## పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యులు డా.బోర్లకుంట వెంకటేష్ నేత



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి27 , ప్రజాపాలన :విద్యార్థుల కు అన్ని విదాలుగా అండగా ఉంటా అని పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యులు డా,బోర్లకుంట వెంకటేష్ నేత అన్నారు. బుధవారం హైదరాబాద్ వేదికగా తెలంగాణ నేతకాని మహర్ విద్యార్థి సంగం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత అధ్వర్యంలో నిర్వహించిన నేతకాని విద్యార్థుల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నేతకాని విద్యార్థులు వారి సమస్యలను, జాతి పరమైన అంశాలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా వాటిని త్వరలోనే పరిష్కరానికి కృషిచేస్తానని వారికి హామీ ఇచ్చారు. కుల ధ్రువీకరణ పత్రంలో నెలకొని ఉన్న ప్రధాన సమస్య పై ఎంపీ మాట్లాడుతూ నేతాని గా రాష్ట్ర గజిట్ లో నేతకాని గా మార్చ విషయంలో సంబంధిత మంత్రి , అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఉన్న విద్యార్థులు ఏదురుకుంటున్న నిరుద్యోగిత ఆర్థిక ఇబ్బందుల తొలగింపులో భాగంగా కొద్దీ రోజుల్లోనే స్వయం శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి ద్వారకా విద్యార్థులలో సృజనాత్మకతను అభివృద్ధి పరుస్తూ వారికీ అండగా ఉండే కార్యక్రమానికి హైదరాబాద్ వేదికగా సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు . ఈ అవకాశాలను యువత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ను విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వర్తించేలా ప్రణాలికను రూపొందించి అమలుప రుచనున్నట్లు తెలిపారు. అలాగే త్వరలోనే జాతి ఐక్యతకు పెద్ద ఎత్తున కార్యక్రమాలను తీసుకోబోతున్నట్లు తెలిపారు . అలాగే తెలంగాణ నేతకాని మహర్ విద్యార్థి సంగం రూపొందించిన కేలండర్ -2021 ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ జాడి ముసలయ్య , ముడిమడుగుల శంకర్ , బోర్లకుంట దీపాజ్, విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామెర రామకృష్ణ , రాష్ట్ర ప్రచార కార్యదర్శి దుర్గం వినోద్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బోర్లకుంట రాజేష్ , అన్ని జిల్లాల మండల నాయకులూ పాల్గొన్నారు.

## ఢిల్లీ లో రైతులు చేస్తున్న ధర్నాకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ



మధిర,జనవరి 27, ప్రజాపాలన : ఈ రోజు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీ లో గత 2 నెలలుగా రైతు వ్యతిరేక బిల్లుకు.. నిరసనగా జరుగుతున్న ట్రాక్టర్ ర్యాలీ కి మద్దతుగా ఈ రోజు మరలపాడు గ్రామం లో మండల కాంగ్రెస్ నాయకులు సూరంశెట్టి కిషోర్ మరియు సైదల్లిపురం సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు గారి ఆధ్వర్యం లో లిట్రాక్టర్ ర్యాలీలి నిర్వహించి రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు లిసూరంశెట్టి కిషోర్లి గారు మాట్లాడుతూ రైతులను కనుమరుగు చేసి కార్పొరేట్ వ్యాపారానికి తెరలేపుతూ రైతులను అన్యాయం చేస్తూ బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరక బిల్లు ను వెంటనే రద్దు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమం లో రైతులు మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

## బిజెపిలో పలువురు చేరిక



మధిర,జనవరి 27, ప్రజాపాలన :బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు, దొడ్డ అరుణ గారు,ప్రధాన కార్యదర్శి పమ్మి అనిత గారు, మధిర పర్యటనలో బాగంగా, స్థానిక బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు, కుంచం కృష్ణారావు గారి ఆద్యర్యములో, వారి, ఇంటి వద్ద, నూతనంగా పార్టీలోకి చేరిన, తుళ్లూరి యామిని, గార్కి ,పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన,మహిళా మోర్చా, జిల్లా అధ్యక్షురాలు, దొడ్డ అరుణ గారు, ఈ సందర్భముగా, మధిర పట్టణములో,బీజేపీ మహిళనాయకులు అందరు కలసి పార్టీనీ బలోపేతము చేయాలనీ పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమములో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు, కుంచం కృష్ణారావు,పట్టణ ఉపాధ్యక్షుడు నల్లపు జయపాల్, కోనా నరసింహారావు, మలేశ్వరి, కనకదుర్గ, యామిని, లక్ష్మి, తదితరులు పాల్గున్నారు.

## హరి ఫణి కుమార్ మెమోరియల్ షటిల్ టోర్నమెంట్ ముగింపు



పాలేరు నేలకొండపల్లి జనవరి 27 .ప్రజా పాలన :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి నేలకొండపల్లిలో శ్రీ భక్త రామదాసు మరియు అంబర్పేట్ సెటిల్ షటిల్ కోట ఆధ్వర్యంలో నేలకొండపల్లి షటిల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో హరే శ్రీనివాస రావు అధ్యక్షతన వ్యవహరించడం జరిగింది ముఖ్య అతిథులుగా గంటా వెంకట్రావు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఖమ్మం , ఎర్ర సంగి వెంకట సత్య ప్రకాష్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఖమ్మం నేలకొండపల్లి సర్పంచ్,రాయపూడి నవీన్, గండికోట భాస్కర్ రావు, రిటైర్డ్ గ్రేడ్ కలెక్టర్ నేలకొండపల్లి ఎస్పై అశోక్ రెడ్డి, హాజరు కావడం జరిగింది గెలుపొందిన టీ ములకు బహుమతులు అందించారు ప్రథమ బహుమతి వినయ్ మరియు భాను. 8016 లు (చెరువు మాదారం) ద్వితీయ బహుమతి శీను మరియు వినీత్6016 లు ( నేలకొండపల్లి ) తృతీయ బహుమతి రాహుల్ మరియు కృష్ణమూర్తి 4000 అంబర్పేట్ షటిల్ క్లబ్ ( హైదరాబాద్) నాలుగో బహుమతి కనపర్తి నాగేశ్వరరావు మరియు వకిల్ 2000 ( నేలకొండపల్లి) ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ , గెల్లా జగన్ మోహన్ రావు, కనపర్తి నాగేందర్, ప్రసంగి శ్రీనివాసరావు, భాను, పెండ్యాల శ్రీధర్ చక్రవర్తి, కనవర్తి నాగేశ్వరరావు చెన్నంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## నేడు, రేపు మాటూరుపేట బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ నందు ఆధార్ ప్రత్యేక శిబిరం...



మధిర,జనవరి 27, ప్రజాపాలన :తపాలా శాఖ ఈ నెల 27,28 వ తేదీలలో ఉదయం 10 గంటల నుండి మధిర పోస్ట్ ఆఫీస్ పరిదిలో గల మాటూరు పేట బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ నందు ఆధార్ గుర్తింపు కార్డుల నమోదుకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసినట్లు తపాలా ఇన్స్పెక్టర్ కే హరికృష్ణ ,బ్రాంచ్ పోస్ట్ మాస్టర రావూరి రామారావు తెలిపారు. ఆధార్ కార్డులో చిరునామా, ఫోన్ నెంబర్, ముఖచిత్రం మొదలగు మార్పు చేర్పులకు ప్రజల సౌకర్యార్థం శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒరిజినల్ ధ్రువపత్రాలను తమ వెంట తీసుకొని వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు సూచించారు. ఈ ప్రత్యేక ఆధార్ శిబిరాన్ని సర్పంచ్ రావూరి శివనాగ కుమారి ప్రారంభించారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి సిందిగా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రావూరి రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్ హరీష్, పోస్ట్మాన్ శేషు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షుని రేసులో మాజీ ఎంపీటీసీ వనమా ఝాన్సీలక్ష్మి



మధిర,జనవరి 27 , ప్రజాపాలన :మధిరలో త్వరలో జరగనున్న శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షునిగా ఎన్నిక పోటీ చేస్తున్నట్లు వనమా వేణుగోపాలరావు(సూరి) సతీమణి మాజీ ఎంపీటీసీ వనమా ఝాన్సీలక్ష్మి తెలిపారు. ఆర్యవైశ్య ఎన్నికల్లో గత 30 సంవత్సరాలుగా మహిళలకు ప్రాధాన్యం ఇవ్వనందున తాను మొట్టమొదటి మహిళా అభ్యర్థినిగా పోటీచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీలక్ష్మీ మాట్లాడుతూ 25 ఏళ్లుగా కొందరే పదవులు అనుభవిస్తున్నారని, పేద ఆర్యవైశ్యులకు ఉచితంగా కళ్యాణమండపాన్ని ఇవ్వడంలేదని ఆమె అన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఎన్నికలు నిర్వహించి కొత్త అధ్యక్షుని ఎన్నుకోవాలని ,అందరికి సేవ చేయచేయలనే ఉత్సాహంతో ఉన్న తనకు అవకాశం కల్పించాలని ఝాన్సీలక్ష్మీ ఆర్యవైశ్యులను కోరారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై సదస్సు





మధిర,జనవరి 27, ప్రజాపాలన :మధిర టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై మధిర,ఎర్రుపాలెం మండలాల ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సన్నాహక సదస్సు కు హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు,ముఖ్యఅతిథిగా హాజరైన టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్సీ ఎన్నికల ఖమ్మం జిల్లా ఇంచార్జ్ తాత మధు గారు. మధిర మండల టిఆర్ఎస్ పార్టీ కార్యదర్శిగాబొగ్గుల భాస్కర్ రెడ్డి ఏకగ్రీవంగా న్నిక టిఆర్ఎస్ మధిర మండల మాజీ కార్యదర్శి చిత్తారి నాగేశ్వరరావు గారు మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నిక కావడంతో, ఖాళీ అయిన టిఆర్ఎస్ పార్టీ మధిర మండల కార్యదర్శి పోస్ట్ ను పార్టీ కార్యాలయంలో జరుగుతున్నటువంటి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో వాసిరెడ్డి నాగేశ్వరరావు గారు, మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు గారు ప్రతిపాదన మేరకు ఏకగ్రీవంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు, టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాతా మధు గారి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.

## గిడుగు రామ్మూర్తి పంతులు జాతీయ ఉత్తమసేవ అవార్డు అందుకున్న మధిర రెస్క్యూ టీం



మధిర,జనవరి 27, ప్రజాపాలన :మానవ సేవే మాధవ సేవ అంటూ మధిర లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దోర్నాల రామకృష్ణ కు నిస్సి హరిణికు .. లిగిడుగు రామ్మూర్తి పంతులు ఉత్తమ జాతీయ సేవ అవార్డును. లి హైదరాబాదులోనీ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో.. గౌరవనీయులు. జస్టిస్ జి చంద్రయ్య. మాజీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి . చైర్మన్ తెలంగాణ మానవహక్కుల సంఘం. మరియు కళారత్న బిక్కి కృష్ణ. ప్రముఖ కవి విమర్శకులు సీనియర్ జర్నలిస్ట్ నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు. డా.వకులభరణం కృష్ణమోహన్.. తెలంగాణ బీసీ కమిషన్ పూర్వ సభ్యులు..గారి చేతులమీదుగా అందజేయడం జరిగింది. అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించడం పేదవారికి పట్టెడు అన్నం పెట్టడం.. రక్త దానం నిర్వహించటం పలు సేవ కార్యక్రమాలకు గాను ఈ అవార్డు అందజేసినట్లు నిర్వాహకులు రామ్మూర్తి పంతులు గారి మునిమనవరాలు. గిడుగు లక్ష్మీకాంతి. వ్యవస్థాపక అధ్యక్షురాలు. గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ తెలియజేశారు.

# రైతులపై లాఠీచార్జీ చేయడం దారుణం:అఖిలపక్షం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల, జనవరి 27, ప్రజాపాలన: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ గత రెండు నెలలుగా ఆందోళనలు చేస్తున్న రైతులపై పోలీసులతో లాఠీ చార్జి చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అఖిలపక్షం నాయకులు అన్నారు. ఈ విషయమై బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని గత రెండు నెలలుగా ఢిల్లీలో రైతులు చేస్తున్న ఆందోళనలో భాగంగా మంగళవారం చేసిన టాక్టర్ ర్యాలీలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి లాఠీచార్జి చేయడంతో ఒక యువ రైతు మరణించడంతో పాటు పలువురు రైతులకు తీవ్ర గాయాలయ్యాయని చట్టాలను రద్దు చేయకుండా అదనపు బలగాలను దింపి లాఠీచార్జి చేయించడం హేయమైన చర్య అని మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతులపై లాఠీలు ఝులిపించడం సబబు కాదన్నారు.కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఈసం శంకర్, పీవైఎల్ రాష్ట్ర నాయకులు పర్శిక రవి, మండల నాయకులు వై వెంకన్న, ఈసం క్రిష్ణ, తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి వజ్జ ఎర్రయ్య, మండల నాయకులు మోకాళ్ళ కన్నయ్య, టీడీపీ మండల నాయకులు తోలెం సాంబయ్య,సీపీఐ మండల నాయకులు వాగబోయిన రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం అధ్యక్ష స్థానానికి నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన శ్రీ కురువెళ్ల కృషి



మధిర,జనవరి 27 , ప్రజాపాలన :మధిర శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్ష స్థానానికి ఫిబ్రవరి నెల ఏడో తారీఖున జరగబోయే ఎన్నికలకు స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్త, సేవా తత్పరుడు, శ్రీ కురువెళ్ళ కృష్ణ గారు నామినేషన్ పత్రాలు సమర్పించినారు. వీరు ఎన్నికల అధికారులకు ఈరోజు కళ్యాణ మండపం నందు రంగా హనుమంత రావు గారు, రంగాఅప్పారావు గారు, దేవి శెట్టి రంగారావుగారు, వేములపల్లి విశ్వనాథంగారు, నాళ్ల శ్రీనివాసరావు గారు, జుజ్జూరు నరసింహారావు, వేములపల్లి మల్లికార్జునరావు రావు గారు నాళ్ళ జీవన్ కృష్ణ గారు వంగవీటి రాజశేఖర్ గారు దేవిశెట్టి శ్రీనివాసరావు గారు ఆధ్వర్యంలో దాఖలు చేసినారు. ఈ సందర్భంగా కృష్ణ గారు శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంసభ్యుల్ని అధ్యక్ష స్థానానికి నాకు ఓటువేసి నన్ను గెలిపించ వలసినదిగా విజ్ఞప్తి చేశారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |

## ఇన్‌హేలర్.. హెల్త్ కిల్లర్



చెప్పులోన రాయి.. చెవిలోని జోరీగ.. ఇలా వేమన చెప్పిన నలుసులు మనిషికి తాత్కాలిక అసౌకర్యాన్ని కల్పిస్తాయేమో కానీ ఆస్తమా మాత్రం ఆజన్మాంతం వెంటాడుతూనే ఉంటుంది. తొలకరి పలకరిస్తే చాలు ఆస్తమా బాధితులు బెంబేలెత్తిపోతుంటారు. ఉబ్బసంతో సతమతమవుతుంటారు. ఇన్‌హేలర్‌తో తాత్కాలికంగా ఉపశమనం పొందుతుంటారు. అయితే ఆస్తమా బాధితుల శరీరాలు వైద్యానికి అంతగా సహకరించడం లేదని ఇటీవల పరిశోధనల్లో తేలింది. ఆస్తమాతో పాటు వారికి ఏ ఇతర జబ్బులు వచ్చినా.. ఇదే పరిస్థితి ఎదురవుతోందని చెబుతున్నారు అమెరికాలోని నేషనల్ జెవిష్ హెల్త్ సంస్థకు చెందిన ప్రొఫెసర్ మైఖేల్ వెష్లర్. ముప్పయ్, ఆపై వయసు కలిగిన 1,200 మంది ఆస్తమా పేషంట్లను మైఖేల్ టీమ్ స్టడీ చేసింది. ఆస్తమాను పూర్తిగా తగ్గించలేక పోవడం వెనుక ఇన్‌హేలర్ వాడకం కూడా ఒక ప్రధాన కారణమని విశ్లేషించింది. ఊపిరి తీసుకోవడం ఇబ్బందిగా మారినపుడు ఆస్తమా పేషంట్లు ఇన్‌హేలర్ వాడుతుంటారు. ఎక్కువసార్లు దీనిని వాడటంతో వైద్యానికి వారి శరీరాలు అనుకూలంగా స్పందించడం లేదని, అందువల్లే ట్రీట్‌మెంట్ ఫెయిల్యూర్స్ పెరుగుతున్నాయని స్టడీ సారాంశం. ముప్పయ్, ఆ పైబడిన వయసు వారిలో 17.3 శాతం ట్రీట్‌మెంట్ ఫెయిల్యూర్స్ నమోదయ్యాయి. ముప్పయ్ ఏళ్లకు తక్కువున్న వారిలో ఇది 10.3 శాతంగా నమోదైంది. దీర్ఘకాలంగా ఉన్న ఆస్తమా ఊపిరితిత్తుల పనితీరుపై తీవ్ర ప్రభావం చూపడం వల్ల.. ట్రీట్‌మెంట్ ఫెయిల్యూర్స్ సంభవిస్తున్నాయని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. ఆస్తమా ప్రభావం స్త్రీ, పురుషులపై దాదాపు ఒకే విధంగా ఉందని చెబుతున్నారు.

## ఐబీఎస్‌కి చెక్

మీరు తరచుగా విరేచనాలు, మలబద్ధకం వంటి లక్షణాలు మార్చి మార్చి రావటం గమనిస్తున్నారా? అయితే ఐ.బి.ఎస్ గురించి తెలుసుకోవాల్సిందే. ఐబీఎస్ లేదా ఇరిటబుల్ బవల్ సింద్రోమ్ వ్యాధి బారిన పడే వారి సంఖ్య నానాటికి పెరుగుతూనే ఉంది. మారుతున్న జీవనశైలి, ఒత్తిడి, ఆహారం సరిగ్గా తీసుకోలేక పోవడం, గ్యాస్ట్రిక్ ఇన్ఫెక్షన్లు వంటివి ప్రధాన కారణమవుతున్నాయి. ప్రపంచంలో 7-10 శాతం ఐ.బి.ఎస్ సమస్యతో బాధపడుతున్నారు. ముఖ్యంగా స్త్రీలు 1.5 రెట్లు పురుషుల కంటే అధికంగా ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ఐ.బి.ఎస్ అనగా పేగుల్లో క్రమరాహిత్యం లేదా అసాధారణ కదలికల వల్ల వచ్చే సమస్య. ఇది సాధారణంగా పేగు పని తీరులో మార్పు వలన కలిగే సమస్యే గానీ నిర్మాణ మార్పులకు సంబంధించినవి కాదు. పేగుల కదలికలు నియంత్రణ కోల్పోవడం వలన అనగా ఎక్కువ కదలికలు జరిగినప్పుడు విరేచనాలు, తక్కువ కదలికలు జరిగినప్పుడు మలబద్ధకం వంటివి గమనించవచ్చు.

ఈ సమస్య వయస్సుకు సంబంధం లేకుండా అందరిలోనూ ముఖ్యంగా స్త్రీలలో మరియు యుక్త వయస్సులో ఉన్న వారిలో ఎక్కువగా చూడవచ్చు.

కారణాలుజి

ఐ.బి.ఎస్ రావడానికి ప్రత్యేక కారణాలంటూ లేవు. మానసిక ఒత్తిడి, గ్యాస్ట్రిక్ ఇన్ఫెక్షన్లు, కొన్ని రకాల నూనె పదార్థాలు, మసాలాలు, కొవ్వు పదార్థాలు, కలుషిత నీరు మరియు ఆహారం వంటివి ఐ.బి.ఎస్ కు ప్రేరేపకాలుగా పరిగణించవచ్చు. కొన్ని రకాల ఆంటీబయాటిక్స్ శరీరంలో మేలు చేసే బ్యాక్టీరియాని హాని చేయడం వల్ల కూడా ఐ.బి.ఎస్ ను ప్రేరేపించే అవకాశం ఉంది.

లక్షణాలుజి

తరచూ కడుపు నొప్పి, కడుపుబ్బరం వస్తూ పోతూ ఉంటుంది. ఇది సాధారణం నుండి తీవ్రస్థాయి వరకు చేరుతుంది. మలవిసర్జన అనంతరం నీటి విరేచనాలుగా అయితే మరి కొందరిలో మలబద్ధకం ఉంటుంది. మరి కొందరిలో విసర్జన సాఫీగా ఉండకపోవడం తరుచూ వెళ్లాల్సి ఉండటం వంటి లక్షణాలు గమనించవచ్చు. తేన్పులు రావటం, వికారం, చాతిలో మంట, తలనొప్పి, కండరాల నొప్పి మొదలైన ఇతర లక్షణాలు కూడా చూడవచ్చు.

నిర్ధారణ పరీక్షలు

వ్యాధి లక్షణాలను మరియు తీవ్రతను బట్టి ముఖ్యంగా కడుపు నొప్పి లేదా కడుపులో ఇబ్బంది 12 వారాలు పైగా మించినపుడు మరియు ఈ క్రింది వాటిలో ఏదైనా రెండు లక్షణాలు గమనించినపుడు వ్యాధి నిర్ధారణ జరుగుతుంది.

1. తరచుగా మల విసర్జనకు వెళ్లాలనిపించటం లేదా మలవిసర్జనలో మార్పులు గమనించినపుడు ఉదాహరణకి రోజుకి మూడు లేదా ఎక్కువ సార్లు నీళ్ల విరేచనాలు కావడం మరి కొందరిలో మలబద్దకం ఉండటం.
2. ఆతృత గా మలవిసర్జనకు వెళ్లటం విసర్జన అనంతరం ఊరట కలగడటం
3. మలంలో చీము కనపించడం
4. కడుపుబ్బరం వంటి లక్షణాలు గమనించినపుడు వ్యాధిని నిర్ధారించవచ్చు.

ఐబిఎసకి ప్రత్యేక నిర్ధారణ పరీక్షలు లేనప్పటికి వేరే ఇతర రుగ్మతలు ఉన్నాయో లేదో వైద్యుడి సలహా మేరకు నిర్ధారించుకోవలసిన అవసరం ఉంది.

రక్తహీనత, కుటుంబ చరిత్రలో గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్న వారిలో 50 సంవత్సరాలు పైబడిన వారిలో బరువు తగ్గడం, మలంలో రక్తం పడడం, కడుపునొప్పి ముఖ్యంగా మలవిసర్జన తర్వాత కూడా ఉండడం, వికారం తరుచుగా వాంతులు అవటం వీటినే రెడ్‌ఫ్లాగ్ సైన్స్ అంటారు. ఈ లక్షణాలు ఉన్నవారు సిగ్మాయిడో స్కోపి, కొలనోస్కోపి , సి.టి.స్కాన్, రక్త పరీక్షలు, లాక్టోస్ ఇన్‌టాలరెన్స్ టెస్ట్ వంటి పరీక్షలు చేసుకోవడం మంచిది.

నివారణ మార్గాలు

పీచు పదార్థాలు ఇవి రెండు రకాలు. నీటిలో కరిగేవి, కరగనివి. కరిగే రకం పీచు ఓట్స్, సజ్జగింజలు, కొన్ని రకాల పండ్లు, కూరగాయలు వీరికి మేలు చేస్తాయి.

కరగని రకం పీచు ఇవి ముఖ్యంగా గోధుమ పొట్టు, మొక్కజొన్న పొట్టు, తౌడు వంటి ఎక్కువ పీచుపదార్థాలు తీసుకోవడం మంచిది.

క్రమం తప్పకుండా వేళకు భోజనం చేయటం.

శరీరానికి సరిపడా నీరు తీసుకోవడం

ఒత్తిడిని తగ్గించుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవటం వలన వ్యాధిని నయం చేసుకోవచ్చు.

హెూమియోకేర్ చికిత్స

హెూమియోకేర్ ఇంటర్నేషనల్‌లో జెనటిక్ కాన్స్‌టిట్యూషనల్ పద్ధతిలో ఐబిఎస్ కి గల మూల కారకాన్ని గుర్తించి రోగి మానసిక, శారీరక మరియు వ్యాధి లక్షణాలను పరిగణన లోకి తీసుకుని చికిత్స ఇవ్వటం జరుగుతుంది. అంతే కాకుండా పేగుల్లోని క్రమరాహిత్యాన్ని సరిచేసి మళ్లీ ఈ వ్యాధి తిరగబడకుండా సంపూర్ణంగా నయం చేయవచ్చు.



# కాళ్లపై మచ్చలా? రక్తపు గడ్డలేమో?

కంప్యూటర్ ముందు గంటల కొద్దీ కూర్చుని పనిచేసే సాఫ్ట్‌వేర్ నిపుణులూ, రోజంతా నిలబడి ఉండే ఇతర ఉద్యోగుల కాళ్ల మీద నల్లటి మచ్చలు కనపడుతూ ఉంటాయి. ఇవి కాళ్లల్లో రక్తం గడ్డలు కట్టే క్రానిక్ వీనస్ ఇన్‌సఫీషియన్సీ సమస్య కావచ్చు. ఈ వ్యాధి గురించిన కొంత అవగాహన ఉంటే సమస్యను ముందే గుర్తించి వైద్యుడ్ని సంప్రదించే వీలుంటుంది అంటున్నారు నిపుణులు.

రోజంతా కూర్చునే ఉండడం లేదా నిల్చునే ఉండడం.. శారీరక శ్రమ బొత్తిగా లేకపోవడం... నేటి ఉద్యోగుల్లో అనేకమంది పరిస్థితి ఇది. ఇది ఆరోగ్యంపై అనేక రకాలుగా ప్రభావం చూపిస్తోంది. అందులో భాగమే క్రానిక్ వీనస్ ఇన్‌సఫీషియన్సీ. సాధారణంగా 30 ఏళ్లు పైబడిన మహిళల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంటుంది. అలాగే గర్భం వచ్చిన తొలిరోజుల్లో గానీ, ప్రసవం అయిన తరువాత గాని వీరిలో కాళ్లు వాయడం, నల్లగా మారడం లాంటివి కనిపిస్తాయి. అలాగే శారీరక శ్రమ తగ్గిపోవడం, ఉద్యోగ సమయం అంతా కూర్చోవడం గాని, నిలబడడం గానీ ఉండడం వల్ల కాల్‌సెంటర్లు, సేల్స్ కౌంటర్ల వంటి వాటిలో పనిచేసేవారిలో కూడా ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది.

ఇంతకీ ఏమిటా సమస్య?

క్రానిక్ వీనస్ ఇన్‌సఫీషియన్సీకి ప్రధాన కారణం రక్తనాళాలు, రక్తప్రసరణకు సంబంధించిన సమస్యలు. సహజంగా మనం పీల్చుకున్న ఆక్సిజన్ ఊపిరితిత్తుల నుంచి రక్తంలోకి చేరుతుంది. ఆ రక్తాన్ని గుండె అన్ని శరీర భాగాలకూ పంపిస్తుంది. ఆయా భాగాల నుంచి వచ్చిన చెడు రక్తం (ఆక్సిజన్ లేనిది) తిరిగి సిరలనే రక్తనాళాల ద్వారా గుండెకు, అక్కడి నుంచి ఊపిరితిత్తులకు చేరుతుంది. కాళ్లనుంచి చెడు రక్తాన్ని పంపే సిరలను ఒక రకంగా కాళ్ల డ్రైనేజీ వ్యవస్థగా చెప్పవచ్చు. అయితే ఏదైనా కారణం చేత ఈ వ్యవస్థ పాడయినప్పుడు చెడురక్తం ఊపిరితిత్తులకు వెళ్లకుండా కాళ్లలోనే నిలిచిపోతుంది. ఫలితంగా కాళ్లు వాచి నల్లని మచ్చలు ఏర్పడతాయి. దీన్ని నిర్లక్ష్యం చేస్తే కాళ్లపై పుండ్లు ఏర్పడి తీవ్రమైన అల్సర్లుగా మారతాయి.

క్రానిక్ వీనస్ ఇన్‌సఫీషియన్సీకి ముఖ్య కారణం సిరలలో గడ్డలు (క్లాట్స్) ఏర్పడడం. కాళ్లను ఎక్కువ సేపు కదిలించకుండా, నడవకుండా కూర్చోవడం వల్ల కాలికండరాలకు అవసరమైన కదలికలు లేక రక్తాన్ని పైకి పంపుచేసే కండరం బలహీనపడుతుంది. ఫలితంగా రక్తనాళాల్లో గడ్డలు ఏర్పడతాయి. వీటివల్ల చెడురక్తం పైకి వెళ్లడానికి ఆటంకం కలుగుతుంది.

తక్షణమే స్పందించాలి

కాలి వాపుతో ప్రారంభమైన సమస్య నల్లని మచ్చలుగా రూపాంతరం చెందుతుంది. సాయంత్రం పూట ఎక్కువగా ఉన్న వాపు ఉదయం లేవగానే తగ్గిపోతుంది. వ్యాధి ముదిరిన కొద్దీ నొప్పి పెరుగుతుంది. తరువాత నల్లని మచ్చలు ఏర్పడుతుంటాయి. మెల్లమెల్లగా వీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది. ఈ మచ్చలు చర్మం లోపలి పొరల వరకూ విస్తరిస్తాయి. కాళ్లపై పుండ్లు ఏర్పడుతున్నాయంటే వ్యాధి తీవ్రరూపం దాల్చినట్టే.

ఏం చేయాలి?

కాళ్లపై నల్లని మచ్చలు చూసి అదేదో చర్మ సమస్య అనుకుంటాం. కాని కార్డియో వాస్కులర్ సర్జన్‌ని కలిస్తే దీనికి పూర్తి స్థాయి చికిత్స లభిస్తుంది. వ్యాధి నిర్ధారణ, తీవ్రత కోసం వీనస్ డాప్లర్ స్టడీ, ఎంఆర్ వీనోగ్రామ్ లాంటి టెస్టులు చేయించుకోవాల్సి ఉంటుంది. కొన్నిసార్లు ఇతర రక్తపరీక్షలు కూడా అవసరం అవుతాయి. గతంలో అయితే కొన్ని రకాల మందులు, ఎక్సర్‌సైజులే చికిత్సగా ఉండేవి. కాని ఇప్పుడు వీనస్ వాల్వులోప్లాస్టీ, ఆగ్జిలరీ వీన్ ట్రాన్స్‌ఫర్, వీన స్ బైపాస్ లాంటి ఆధునిక చికిత్సలెన్నో అందుబాటులోకి వచ్చాయి.

కొన్ని జాగ్రత్తలు

బెల్టు బిగుతుగా బిగించకూడదు. బిగుతైన డ్రెస్సులూ వేయకూడదు. వదులుగా లో దుస్తులు మాత్రమే వాడాలి. హై హీల్స్ వాడకూడదు. మోకాళ్లపై ఒత్తిడి కలిగించే జాగింగ్, స్కిప్పింగ్ లాంటి వ్యాయామాలు కాకుండా సాధారణ స్ట్రెచింగ్ ఎక్సర్‌సైజులు చేయాలి. కదలకుండా ఎక్కువసేపు కూర్చోవడం గాని, నిల్చోవడం గాని చేయకూడదు. తప్పనిసరైతే గంట గంటకూ ఓసారి లేచి కాళ్లను కదిలించడం మంచిది. కొవ్వు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. మహిళలు గర్భనిరోధక మాత్రలు గాని ఇతర ఈస్ట్రోజన్ టాబ్లెట్లు గాని వాడకూడదు. ఇవి రక్తాన్ని మందం చేసి ఎక్కువ చెడు రక్తం నిలిచిపోయేందుకు దోహదం చేస్తాయి.

ప్రతిరోజూ ఉదయం 5 నుంచి 6 కిలోమీటర్లు నడవండి. కాళ్లకు ప్రత్యేకంగా తయారుచేసిన గ్రాడ్యుయేటెడ్ కంప్రెషన్ స్టాకింగ్స్‌ను ఎప్పుడూ వాడాలి. ఇవి రక్తప్రసరణను మెరుగుపరిచి వాపును తగ్గిస్తాయి. వ్యాధి ఉధ్ధృతిని కూడా మందగింపజేస్తాయి. కాళ్లను పైకి ఎత్తి ఉంచేందుకు వీలైన యోగాసనాలు చేస్తే మంచి ఫలితం ఉంటుంది. పడుకు నేటప్పుడు ఛాతికి 10 నుంచి 12 అంగుళాల పైకి ఉండేట్టుగా కాళ్లను పైకి లేపి ఉంచేలా ఏ దిండునో పెట్టుకోవాలి.



# జీర్ణకోశానికి హెూమియోతో జవజీవాలు

మనిషి తీసుకునే ఆహారం జీర్ణకోశ వ్యవస్థ ద్వారా శరీరంలో ఉన్న అవయవాలు, అంతర్లీనమైన కణాలకు అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఫలితంగా జీవక్రియలో సమతుల్యత ఏర్పడుతుంది. ఈ ప్రక్రియలో ఎలాంటి విఘాతం కలిగినా అనేక దుష్ప్రభావాలు అనారోగ్య లక్షణాలుగా బయటపడడం ఖాయం. జీర్ణకోశ వ్యవస్థలో ఏర్పడిన ఏ అనారోగ్య లక్షణమైనా శరీరం అంతటా దుష్ఫలితాన్ని చూపిస్తుంది. అయితే మారుతున్న జీవనశైలి ప్రభావం వల్ల కృత్రిమ ఆహార అలవాట్లు, సుఖాల వల్ల, ఈ ఆహారం సరిగా జీర్ణం కాక గ్యాస్‌తో సహా అనేక జీర్ణకోశ సమస్యలు తలెత్తుతున్నాయి. నిజానికి ఇటువంటి వారి సంఖ్య దేశంలో బాగా పెరిగి ప్రమాదకర స్థాయికి చేరుకుంటోంది. ఇక ఇందులో జీవక్రియ సమతుల్యతను కబళించే అనారోగ్యం 'ఇరిటెబుల్ బౌల్ సింద్రోమ్'(ఐబీఎస్)కు వేలాదిమంది గురవుతున్నారు. జీవక్రియ సమతుల్యం దెబ్బతినడం తప్పనిసరిగా దీర్ఘకాలిక అనారోగ్యాలకు దారి తీస్తుంది.

ముఖ్య లక్షణాలు

దీర్ఘకాలికంగా కడుపు నొప్పి, ఉబ్బరం, త్రేన్పులు, నీరసం, ఆహారం జీర్ణం కాక పోవడం, తిన్న వెంటనే విరేచనం కావడం ఐబీఎస్‌లో సాధారణం. గొంతులో మంట, రాత్రి పడుకున్నప్పుడు గుండెలో మంట, మెడ, నడుములో కండరాలు లాగటం, కడుపులో కండరాలు బిగుసుకుపోవడం, నీళ్లు లేదా జిగురు విరేచనాలు, విరేచనం సమయంలో అపానవాయువు ఎక్కువ శాతంలో వదలటం, విరేచనం చెడు వాసన వేయడం, కాళ్లూ చేతులు లాగటం, చెమటలు పట్టడం, విరేచనం సరిగా కాకపోవడం, మలద్వారం దగ్గర మంట ఎక్కువగా ఉండటం, శరీరంలో తిమ్మిర్లు అనిపించటం వంటి లక్షణాలు ఉంటాయి. కొంతమందిలో మలబద్ధకం, నీళ్ల విరేచనాలు తెరలు తెరలుగా కనిపించవచ్చు.

ప్రేరేపకాలుజి

కొన్ని రకాల మసాలాలు, కారాలు, నూనె పదార్థాలు, కొవ్వు పదార్థాలు, ఆహార నిల్వ కోసం కలిపే రకరకాల పదార్థాలు, కలుషిత నీరు, ఆహారం వంటివి గ్యాస్ట్రిక్ ఇన్ఫెక్షన్‌కు, ఐబీఎస్‌కు ప్రేరేపకాలు. శరీరానికి పడని మందుల్ని ఇష్టానుసారం వాడటం వల్ల జీర్ణకోశంలోని సహజపొరల్లో చీలికలు ఏర్పడటం లేదా జీర్ణకోశాన్ని నియంత్రించే నాడీ వ్యవస్థపై దుష్ప్రభావాలు చూపటం వంటి వాటి వల్ల ఐబీఎస్ ఆరంభం కావచ్చు.

ప్రధాన కారణాలు

ప్రకృతి నియమాలను పక్కనపెట్టిన ఆధునిక జీవనశైలి ఎక్కువగా ఐబీఎస్, గ్యాస్ట్రిక్ ఇన్ఫెక్షన్‌ల బారిన పడుతున్నట్టు కొన్ని అధ్యయనాల్లో బయటపడింది. చిన్నతనంలో తల్లి పాలు కొరవడటం, పోషక పదార్థాల లోపాలు, కృత్రిమ ఆహారపు అలవాట్లు, గ్యాస్ట్రిక్ ఇన్ఫెక్షన్‌కు సరైన వైద్యం లేకపోవడం వంటివి చాలా మందిలో కనిపించవచ్చు. తరుచూ జ్వరం, ఇన్ఫెక్షన్స్, సొంత వైద్యాలు కూడా కారణం కావచ్చు.

దుష్ప్రభావాలుజి

తీసుకునే ఆహారం జీర్ణం కాకపోవడం వల్ల ఇరిటెబుల్ బౌల్ సింద్రోమ్, గ్యాస్ట్రిక్ ఇన్ఫెక్షన్స్ వంటివి ప్రారంభమై, రోగ నిరోధక వ్యవస్థ బలహీనపడుతుంది. ఈ పరిస్థితి వల్ల వివిధ అనారోగ్యాలతో పాటు కొన్ని ఇన్ఫెక్షన్లకు కూడా దారి తీయవచ్చు. తరుచూ నిరాశపడటం, ఏకాగ్రత లోపం, చిరాకు, త్వరగా అలిసిపోవడం, తలనొప్పి, కళ్లు తిరగటం, చెవుల్లో శబ్దాలు రావడం, మైగ్రేన్ లక్షణాలు ఉండటం జరగవచ్చు. అలాగే కొంతమందిలో థైరాయిడ్ సమస్యలు, డయాబెటిస్, హార్మోనల్ సమస్యలు, స్త్రీలలో నెలసరి సమస్యలు, పురుషులలో సెక్స్ సమస్యలు, పిల్లల్లో ఎదుగుదల లోపాలు, మధ్య వయస్కులలో మతిమరుపు సమస్యలు, ఆర్థరైటిస్, స్పాండిలైటిస్ సమస్యలు తలెత్త వచ్చు. కొంతమందిలో క్యాన్సర్ సమస్యలు కూడా బయటపడ్డాయి.

జాగ్రత్తలు: ప్రకృతి నియమాలను అనుసరించి శరీరానికి సరైన పోషకాహారం అందించటం వల్ల శరీరంలోని అన్ని వ్యవస్థల పనితీరును క్రమబద్ధీకరించవచ్చు. సమయానుసారం భోజనం, శరీరానికి అవసరమైనంత నీరు తాగాలి. వయసును బట్టి వ్యాయామం చేయడం మంచిది. అన్ని వయసులవారు ఉదయం సూర్యరశ్మిలో కొంత సమయం గడపటం వల్ల రోగ నిరోధక వ్యవస్థకు అవసరమయిన విటమిన్-డి లభించటంతో పాటు ఒత్తిడి కూడా తగ్గుతుంది. తగినంత నిద్ర అవసరం. కృత్రిమ ఆహారానికి దూరంగా ఉండటం శ్రేయస్కరం. పీచు పదార్థాలు గల తాజా కూరగాయలు, పండ్లతో పాటు పాలు, గుడ్లు తీసుకోవడం ఉత్తమం.

నిర్ధారణ పరీక్షలు: ఐబీఎస్ లక్షణాలతో బాధపడేవారిలో ఎటువంటి శారీరక పరీక్షలూ రోగ నిర్ధారణకు ఉపయోగపడకపోవడం గమనార్హం. అయితే పరీక్షల ద్వారా మిగిలిన అనారోగ్యాలను వేరు చేసి ధృవీకరించ డానికి వీలవుతుంది. ముఖ్యంగా ఎక్స్-రే, సిటి, ఎండోస్కోపి, సీబీపీ, లివర్ ఫంక్షన్ టెస్ట్, ఈఎస్సార్, కొలనోస్కోపి, బేరియమ్‌మీల్, స్టూల్ మైక్రోస్కోపి అండ్ కల్చర్ అవసరం పడవచ్చు.

హెూమియో వైద్యం

గ్యాస్ట్రిక్ ఇన్ఫెక్షన్ సమస్యలను ఆరంభంలోనే సరైన హెూమియో వైద్యం ద్వారా అరికట్టవచ్చు. అలాగే ఐబీఎస్ సమస్య ద్వారా కలిగే దుష్ప్రభావాలను సమూలంగా నిర్మూలించడంలో హెూమియో వైద్యం ప్రప్రథమం. అధిక ఆందోళన, ఒత్తిడి, చిరాకు, కోపం, ఆహారపు అలవాట్లు వంటి అంశాలను పరిశీలించి హెూమియో వైద్యం చేయటం వల్ల ఆశించిన ఫలితాలు అందించవచ్చు. ఎలాంటి దుష్ప్రభావాలూ లేకపోవడంతో పాటు జీవితాంతం మందులు వాడవలసిన అవసరం ఉండదు. మనిషి, మనిషిని బట్టి మారే లక్షణాలను అర్థం చేసుకొని, ప్రభావితం అవుతున్న అవయవాలను బట్టి హెూమియో మందుల ఎంపిక ఉంటుంది. అందరికీ ఒకే రకమైన మందు ఉండబోదు.



# జలుబుకు చెక్



వేసవి నెమ్మదిగా గతంలోకి జారుకుంటుంది. వర్షాకాలం హర్షాతిరేకాల మధ్య వస్తోంది. ఈ సంధికాలంలో జరిగే వాతావరణ మార్పులు.. రకరకాల జబ్బులను మన ఒంట్లోకి తీసుకొస్తాయి. అలా వచ్చి చేరే జబ్బుల్లో జలుబు కూడా ఒకటి. మందులు వేసుకుంటే వారం.. వేసుకోకపోతే ఏడు రోజుల్లో జలుబు తగ్గుతుందని కామెడీగా చెప్పుకుంటాం. అయితే తొండ ముదిరి ఊరసవెల్లి అయినట్టు.. జలుబు కాస్తా ముదిరితే రకరకాల ఇన్‌ఫెక్షన్లు కలుగుతాయి. అందుకే జలుబు చేసిన వెంటనే ఇంటి వైద్యం మొదలుపెట్టండి. చిన్ని చిన్ని చిట్కాలతో సర్దిని సాగనపండి.

జలబును తగ్గించడంలో తులసి బాగా పనిచేస్తుంది. గుప్పెడు తులసి ఆకులు, చిటికెడు రాళ్లఉప్పు కలిపి నమిలి ఆ రసాయనాన్ని మింగడం ద్వారా జలుబు తీవ్రత తగ్గుతుంది. తులసి టీ తాగినా జలుబు తగ్గుతుంది.

జిందా తిలిస్మాత్ జలుబుకు తక్షణ విరుగుడుగా పనిచేస్తుంది. ప్రతి రోజూ మూడు పూటలా మూడు చుక్కల జిందా తిలిస్మాత్ ఒక టేబుల్ స్పూన్ పాలు లేదా టీతో తీసుకుంటే జలుబు ఇట్టే తగ్గుతుంది.

వేడినీటిలో యూకలిప్టస్ ఆయిల్‌ని వేసుకుని ఆవిరిపడితే జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది.

వేడిపాలలో చిటికెడు పసుపు వేసుకుని తాగితే జలుబు తగ్గుముఖం పడుతుంది.

రాత్రి పడుకోబోయే ముందు పసుపు కలిపిన పాలు తాగితే పడశం బాధ తగ్గి సుఖనిద్ర పొందుతారు.

రెండు కప్పుల నీటిలో చిన్న అల్లం ముక్క, దాల్చినచెక్క బాగా మరిగించి.. తర్వాత ఆ నీటిని వడగట్టి, దీనికి కొద్దిగా తేనె కలిపి తాగితే మంచిది.

అల్లం ముక్కలను బాగా ఎండబెట్టి చూర్ణంలా చేసుకుని, దానికి కాస్త జీలకర్ర, పంచదార కలిపి తీసుకుంటే దగ్గు తగ్గుతుంది.

జలుబు నుంచి రిలీఫ్ పొందినా.. దగ్గు మాత్రం అంత తొందరగా వదిలి పోదు. దగ్గును అరికట్టడంలో కరక్కాయ దివ్యౌషధంగా పని చేస్తుంది. కరక్కాయ ముక్కలను దవడ కింద ఉంచుకుని ఆ రసాన్ని మింగడం వల్ల దగ్గు తగ్గుతుంది.

# ఇంజక్షన్ అంటే భయమా?

కొందరికి ఇంజక్షన్ భయం వయసుతోపాటు పెరుగుతూ వస్తుంది. నర్స్ చేతిలో ఇంజెక్షన్ చూడగానే చెమటలు పట్టేస్తాయి. గుండె దడ మొదలవుతుంది. కాళ్లూ, చేతులు ఒణుకుతాయి. ఇలాంటి 'నీడిల్ ఫోబియా' మీకూ ఉందా? అయితే ఆ భయాన్ని వదిలించటం కోసం ఇంజెక్షన్ నొప్పిని తక్కువ చేసే ఈ టిప్స్ ఫాలో అవండి.

మీకు నీడిల్ ఫోబియా ఉందని ముందుగానే నర్స్‌కి తెలియజేయండి.

ఇంజక్షన్‌నే నేరుగా చూసి మరింత భయపడేబదులు ముఖాన్ని పక్కకు తిప్పి కళ్లు మూసుకోండి.

నీడిల్ చర్మంలోకి దిగేటప్పుడు గుండెల్నిండా గాలి పీల్చుకోండి.

వీలైతే నొప్పి తక్కువగా ఉండే బటర్‌ఫ్లై నీడిల్ ఉపయోగించమని నర్స్‌కి చెప్పండి.

నరం దొరకటం ఇబ్బందిగా ఉంటే ఎక్కువసార్లు నీడిల్‌తో పొడిచే అవకాశాలుంటాయి. ఆ భాధ తెలియకుండా మొద్దుబార్చే నంబింగ్ ఏజెంట్ ఉపయోగించమని నర్స్‌కు సూచించండి.

మనసు మళ్లించటం కోసం తోచిన సంఖ్య దగ్గర మొదలుపెట్టి వెనక్కి లెక్కించండి.

ఇంజెక్షన్ ఇచ్చే నర్స్‌తో ముచ్చట పెట్టకండి. లేదంటే ఆమె ఫోకస్ దెబ్బతిని ఇంజెక్షన్ ఇవ్వటానికి ఎక్కువ సమయం తీసుకుంటుంది.



# జన్యు మార్పుతో జబ్బులు...

జన్యువులో తలెత్తే బయోకెమికల్ తేడాలకు, ఏజింగ్, డిప్రషన్ సమస్యలకు మధ్య సన్నిహిత సంబంధం ఉందంటున్నారు శాస్త్రవేత్తలు. ఎఫ్‌కెబిపి5 అనే జన్యువులోని మార్పు వల్ల కార్డియోవాస్క్యులర్ రిస్కు, ఇన్‌ఫ్లమేషన్ మార్కర్స్ పెరగడం సంభవిస్తాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఒత్తిడి, డిప్రషన్‌లకు లోనయ్యే వారిలో వృద్ధాప్యంలో వచ్చే కార్డియోవాస్క్యులర్, న్యూరోసైకియాట్రిక్ డిజార్డర్ల రిస్కు బాగా ఉంటాయన్నారు శాస్త్రవేత్తలు. మిథైల్ (సిహెచ్3)ని తొలగించడం లేదా జతచేయడం ద్వారా జన్యువులను క్రమబద్ధీకరించవచ్చని తెలిపారు. వయసు మీద పడే కొద్దీ మిథైలేషన్ ప్రాసెస్ తగ్గుతూ వస్తుంది. దీంతో ఎఫ్‌కెబిపి5 అతిగా స్పందిస్తుందిట. ఎవరైనా డిప్రషన్‌తో ఉన్నారనుకోండి వారిలో డిమిథిలైజేషన్ ప్రాసెస్ మరింత ఎక్కువ అవుతుందిట. ఎఫ్‌కెబిపి5 అధికం కావడమనేది ఇన్‌ఫ్లమేషన్, కార్డియోవాస్క్యులర్ బయోకెమికల్ మార్కర్స్‌తో ముడిపడి ఉంటుంది. వృద్ధాప్యం, డిప్రషన్‌ల కారణంగా డిఎన్ఎలో మార్పులు సంభవిస్తాయని, తదనుగుణంగా జన్యువులు ఒత్తిడికి స్పందిస్తాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. మొత్తం మీద ఈ అధ్యయనం వల్ల తేలిందేమిటంటే ఒత్తిడికి సంబంధించిన జన్యువుల్లో వచ్చే మార్పుల వల్ల వృద్ధాప్యంలో తలెత్తే జబ్బుల రిస్కు బాగా ఉంటుంది. ఫలితంగా ఇన్‌ఫ్లమేషన్ మార్కర్స్‌లో తేడాలు బాగా కనిపిస్తాయి.



అంతేకాదు వృద్ధాప్యంలో వచ్చే కార్డియోవాస్క్యులర్ జబ్బులు, న్యూరోసైకియాట్రిక్ డిజార్డర్లు కూడా వీళ్లల్లో తలెత్తవచ్చు. క్రానిక్ డిప్రెషన్, స్ట్రెస్‌లతో బాధపడుతున్న వ్యక్తులపై చేసిన పరీక్షల్లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. అయితే ఇది నిర్ధారణకావడానికి విస్తృతస్థాయిలో ఇంకా అధ్యయనాలు జరగాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు.

## క్రాక్ హిట్‌తో ట్రాక్ లోకి వచ్చిన మాస్ మహారాజా..!

మాస్ మహరాజా రవితేజ 'క్రాక్' సినిమాతో మళ్ళీ ట్రాక్ లోకి వచ్చాడు. సంక్రాంతి సీజన్ లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్ళు రాబట్టింది. వరుస ఫ్లాప్స్‌లో ఉన్న రవితేజకి నూతనోత్సాహం ఇచ్చింది. దీంతో ఇప్పుడు ఆయన నటిస్తున్న తదుపరి సినిమాలకు రెమ్యూనరేషన్ కూడా మళ్ళీ ఒకప్పటిలాగే తీసుకుంటున్నాడని సినీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ప్రస్తుతం 'ఖిలాడి' సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. 'రాక్షసుడు' ఫేమ్ రమేష్ వర్మ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పెన్ స్టూడియోస్ అధినేత జయంతి లాల్ గడ సమర్పణలో హవీష్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సత్యనారాయణ కోనేరు ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు 'రాజా ది గ్రేట్' సినిమా తర్వాత వరుస పరాజయాలు పలకరించడంతో రవితేజ 'ఖిలాడి' చిత్రం కోసం పారితోషికం తగ్గించుకున్నాడట. కాకపోతే 'క్రాక్' హిట్ అయితే 14 కోట్లు.. ఫ్లాప్ అయితే 10 కోట్లు అనే విధంగా అగ్రివెంట్ చేసుకున్నాడట. ఇప్పుడు 'క్రాక్' సినిమా బ్లాక్ బస్టర్ అవడంతో 'ఖిలాడి' మేకర్స్ సినిమా బడ్జెట్ ని పెంచేసారని టాక్ నడుస్తోంది. ఏదేమైనా 'క్రాక్' సినిమా మాస్ మహారాజ్ ఫేమ్ ని రెండింతలు పెంచిందని చెప్పవచ్చు.

## తండ్రికి హీరో విజయ్ కోర్టు నోటీసు.. నా ఫొటో వాడొద్దంటూ..



తమిళ్ స్టార్ హీరో ఇళయదళపతి విజయ్ తన తండ్రి ఎస్.ఏ.చంద్రశేఖర్కు లీగల్ నోటీసులు జారీచేశారట. ఈ మేరకు కోలీవుడ్ లో జోరుగా ప్రచారం సాగుతోంది. తన న్యాయవాది కుమరేశన్ ద్వారా విజయ్ ఈ నోటీసులను పంపించినట్టు సమాచారం. ఈ నోటీసులు పంపించాల్సిన అవసరం ఎందుకొచ్చిందో కూడా అందులో వివరించారు. "గత జూన్ నెల 8వ తేదీన 'అఖిల భారత దళపతి విజయ్ మక్కల్ ఇయ్యక్కం' అనే పేరుతో మీరు (ఎస్.ఏ.చంద్రశేఖర్) ఓ రాజకీయ పార్టీని రిజిస్టర్ చేయించారు. ఈ చర్యను ఖండిస్తూ.. విజయ్ అపుడే ఓ ప్రకటన కూడా విడుదల చేశారు. మీరు చేపట్టిన పనులకు విజయ్ తన మద్దతు ప్రకటించలేదు. కాబట్టి మీరు స్థాపించిన పార్టీలో విజయ్ పేరుగానీ ఫొటో వాడకూడదు. దీన్ని ఉల్లంఘించినట్టయితే న్యాయపరంగా చర్యలు తీసుకుంటాం" అని విజయ్ తరపు న్యాయవాది పంపించిన నోటీసులో పేర్కొన్నారు. ఈ వార్త ఇప్పుడు తమిళనాట హాట్ టాపిక్ గా మారింది. విజయ్ తన తండ్రికే నోటీసులు పంపడంపై అందరూ ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. విజయ్ పాలిటిక్స్ లో రావాలని చూస్తున్నారని కొంత కాలంగా ప్రచారం సాగుతున్న విషయం తెలిసిందే. పైన చెప్పిన విజయ్ మక్కల్ ఇయ్యక్కం అనేది ఇళయదళపతి అభిమాన సంఘం పేరు. ఈ పేరుతో తన తండ్రి రాజకీయ పార్టీ రిజిస్టర్ చేయించడం.. దాన్ని విజయ్ లీగల్ గా సవాల్ చేయడం ఆసక్తిగా మారింది. చట్టపరంగా తండ్రిని ఎదుర్కొంటున్నాడంటే.. క్షేత్రస్థాయిలో తండ్రీ కొడుకు ఏ స్థాయిలో చెడిందో అర్థమవుతోందని అంటున్నారు పలువురు. మరి ఈ పరిణామంతో తండ్రి చంద్రశేఖర్ ఎలాంటి స్టెప్ తీసుకుంటారు? తన రాజకీయ ఎంట్రీపై విజయ్ ఏమైనా స్టాండ్ ప్రకటిస్తాడా? అన్నది కోలీవుడ్ లో ఆసక్తికరంగా మారింది.

## 'ఆర్.ఆర్.ఆర్' రిలీజ్ డేట్ పై 'వకీల్ సాబ్' ప్రొడ్యూసర్ అప్సెట్..!




టాలీవుడ్ స్టార్ హీరోలు ఎన్టీఆర్ – రామ్ చరణ్ లతో దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తోన్న భారీ మల్టీస్టారర్ "ఆర్.ఆర్.ఆర్" రిలీజ్ డేట్ ని ప్రకటించిన సంగతి తెలిసిందే. దసరా కానుకగా అక్టోబర్ 13న ప్రపంచ వ్యాప్తంగా అన్ని ప్రధాన భాషల్లో రాబోతున్నట్లు జక్కన్న అధికారికంగా వెల్లడించారు. అయితే ఇప్పుడు రాజమౌళి అండ్ టీమ్ తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రముఖ బాలీవుడ్ నిర్మాత బోనీ కపూర్ అప్సెట్ అయినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే 'వకీల్ సాబ్' సినిమాతో టాలీవుడ్ లో అడుగుపెడుతున్న బోనీ కపూర్.. హిందీలో 'మైదాన్' అనే సినిమా రూపొందిస్తున్నారు. లెజండరీ ఫుట్ బాల్ ఆటగాడు సయ్యద్ అబ్దుల్ రహిత్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో అజయ్ దేవగన్ – ప్రియమణి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను అక్టోబర్ 15న రిలీజ్ అవ్వబోతున్నట్లు ఎప్పుడో ప్రకటించారు. అయితే ఇప్పుడు అదే సమయానికి 'ఆర్.ఆర్.ఆర్' వస్తే ఆ ఎఫెక్ట్ 'మైదాన్'పై పడే అవకాశం ఉండటంతో బోనీ కపూర్ అయోసెట్6అయ్యాడని తెలుస్తోంది.

ఈ విషయంపై ఓ న్యూస్ ఛానెల్ తో మాట్లాడుతూ.. "తప్పకుండా నేను నిరాశ చెందుతున్నాను. ఇది సరైనది కాదు. మైదాన్ విడుదల తేదీని నేను ఆరు నెలల క్రితమే ప్రకటించాను. సినీ పరిశ్రమను కాపాడటానికి మనమందరం కలిసి రావాల్సిన సమయంలో అతను(రాజమౌళి) ఇలా చేశాడు" అని అన్నట్లు తెలుస్తోంది. 'బాహుబలి'తో మంచి గుర్తింపు తెచ్చుకున్న రాజమౌళికి హాలిడే లో సినిమా రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందా? అని ప్రశ్నించాడు. అజయ్ దేవగన్ ఈ విషయంపై రాజమౌళిని సంప్రదించగా అది నా చేతుల్లో లేదని.. రిలీజ్ డేట్ ప్రొడ్యూసర్ అండ్ డిస్ట్రిబ్యూటర్ నిర్ణయమని సమాధానం చెప్పాడని బోనీ కపూర్ చెప్పాడట. అంతేకాకుండా 'ఆర్.ఆర్.ఆర్' అనౌన్స్ మెంట్ విషయం ముందు రోజు వరకూ అజయ్ కి కూడా తెలియదని.. అందుకే అతను సోషల్ మీడియాలో షేర్ చేయలేదని బోనీ కపూర్ చెప్పినట్టు వార్తలు వస్తున్నాయి.

## నెటిజన్లకు దొరికిపోయిన శిల్పాశెట్టి తాప్సీ.. ట్రోలింగే ట్రోలింగు!





సెలబ్రిటీలు కడు జాగ్రత్తతో వ్యవహరించాల్సి ఉంటుంది. ప్రతీ అడుగు ఆచితూచి వేయాల్సి ఉంటుంది. మీడియాతో సహా సగటు ప్రేక్షకుడి కళ్లన్నీ వారి మీదనే ఉంటాయి మరి! అందుకే.. లైటేనా పర్వాలేదు గానీ చేసే పని మాత్రం పర్ఫెక్ట్ గా ఉండాలి. మాట్లాడే ప్రతీమాటా.. చేసే చేతా ఒకటికి రెండు సార్లు చూసుకున్న తర్వాతే జనాల్లోకి వెళ్లేలా చూసుకోవాలి. లేదంటే జనాలకు దొరికిపోతారు.. అభాసుపాలైపోతారు. ఇప్పుడు బాలీవుడ్ బ్యూటీస్ శిల్పాశెట్టి తాప్సీ ఇలాగే బుక్కైపోయారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారీ నటీమణులు. గ్రీటింగ్స్ చెప్పడం వరకూ బాగానే ఉందిగానీ.. వారు చెప్పిన లెక్కల్లో బొక్కలున్నాయి. వాటిని పట్టుకున్న నెటిజన్లు.. తెగ వాయించేస్తున్నారు. నిజానికి నిన్న సెలబ్రేట్ చేసుకున్న రిపబ్లిక్ డే 72వది. అయితే.. తాప్సీ 71వ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు అనిపోస్ట్ చేసింది. దీంతో.. నువ్వింకా 2020లోనే ఉన్నావా? అంటూ ఎద్దేవా చేస్తున్నారు నెటిజన్లు. ఇక శిల్పా శెట్టి విషయం చూస్తే.. ఆమె 72వ.. అంటూ నెంబర్ సరిగానే మెన్షన్ చేసినప్పటికీ.. గణతంత్రం కాకుండా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఇంకేముందీ..? గణతంత్రానికి స్వాతంత్రానికి కూడా తేడా తెలియదా? అంటూ సెటైర్లు వేస్తున్నారు. జరిగిన పొరపాటును గుర్తించిన నటీమణులు పోస్టును డెలిట్ చేసి.. ఫ్రెష్ గా శుభాకాంక్షలు చెబుతూ పోస్ట్ చేశారు. కానీ.. అప్పటికే పాత పోస్టులను స్క్రీన్ సాట్ తీసిన చాలా మంది.. వాటిని షేర్ చేస్తూ సెటైర్లు వేస్తున్నారు.

## ఆచార్యకు 'జిగేల్ రాణి' భారీ డిమాండ్స్.. ఏంటంటే?



మెగాస్టార్ చిరంజీవి 152వ సినిమాగా తెరకెక్కుతున్న ఆచార్య మూవీపై రోజురోజుకి ప్రేక్షకులలో అంచనాలు పెరిగిపోతున్నాయి. మరోవైపు సినిమా ఎప్పుడు పూర్తవుతుందో అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను మాట్నీ ఎంటర్టైన్మెంట్ కొణిదెల ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తుండగా.. స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాకు ఆచార్య అనే టైటిల్ ప్రకటించినప్పటి నుండి సినిమా గురించి ఏదొక వార్త రోజు వినిపిస్తూనే ఉంది. ఇప్పటికే చాలావరకు ఈ చిత్ర షూటింగ్ పూర్తయిందట. అయితే ఈ సినిమా కమర్షియల్ ఎలిమెంట్స్ తో సామాజిక అంశాలు టచ్ చేస్తుందని తెలిసిందే. ఇక ఈ సినిమాలో చిరుకి జోడీగా కాజల్ అగర్వాల్ నటిస్తోంది. అయితే ఈ సినిమాలో రాంచరణ్ కూడా కీలకపాత్ర పోషిస్తున్నాడు. మెగాస్టార్ రాంచరణ్ కలిసి గతంలో రెండు మూడు సినిమాలలో కనిపించారు. కానీ నిడివిగల పాత్రలు చేయలేదు. అయితే ఈ సినిమాలో రాంచరణ్ పాత్ర నిడివితో ఉంటుందని కొరటాల వెల్లడించాడు. అలాగే చరణ్ జోడిగా హీరోయిన్ ఉంటుందని తెలిపారు. ఇంతకాలం ఆ హీరోయిన్ని వెతికే పనిలో పడింది చిత్రబృందం. తాజాగా స్టార్ హీరోయిన్ పూజా హెగ్దేను ఓకే చేసింది బృందం. మొన్నటి వరకు చరణ్ జోడిగా సమంత కియారా రష్మికల పేర్లు వినిపించాయి కానీ ఆఖరికి పూజా కన్ఫర్మ్ అయింది. అయితే పూజా ప్రస్తుతం మోస్ట్ బిజీ హీరోయిన్ గా మారింది. ప్రభాస్ అఖిల్ సల్మాన్ రన్వీర్ సింగ్ సినిమాలతో ఖాళీ లేకుండా ఉంది. కానీ ఈ సినిమాకు ఒప్పుకుంది అంటే మాత్రం ఏదో మేటర్ ఉండే ఉంటుంది కదా! అమ్మడు ఆచార్య సినిమాలో తక్కువ నిడివి గల పాత్ర చేస్తోంది. కానీ పేమెంట్ మాత్రం ఫుల్ గా డిమాండ్ చేసిందట. అయితే మాములుగా సినిమా మొత్తానికి తీసుకునే పారితోషికం పూజా డిమాండ్ చేయడంతో చేసేదేం లేక మేకర్స్ కూడా అంగీకరించినట్లు సమాచారం. చూడాలి మరి రాం చరణ్ సరసన పూజా జిగేల్ రాణిగా చిందులేసింది. మరి ఈసారి ఈ జంట ఎలా అలరిస్తుందో!

## సమంత వర్సెస్ కాజల్!



సమంత, కాజల్ అగర్వాల్.. వీరిద్దరూ ఒకే సమయంలో టాలీవుడ్‌లో అగ్ర కథానాయికలుగా కొనసాగారు. వివాహం తర్వాత కూడా కెరీర్ కొనసాగిస్తూ బిజీగా ఉన్నారు. ఇక, డిజిటల్ మాధ్యమంలోకి కూడా ఇద్దరూ ఒకేసారి ఎంట్రీ ఇస్తున్నారు. వీరిద్దరూ నటించిన వెబ్ సిరీస్‌లు ఒకే రోజున ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. అన్ని భాషల్లోనూ ఆదరణ సంపాదించిన వెబ్ సిరీస్ ఫ్యామిలీ మేన్ సీక్వెల్ ఫ్యామిలీ మేన్–2లో సమంత నటించిన సంగతి తెలిసిందే. తీవ్రవాది పాత్రలో సమంత కనిపించనుంది. ఈ వెబ్ సిరీస్ వచ్చే నెల 12వ తేదీన అమేజాన్ ప్రైమ్ వీడియోస్ ద్వారా విడుదల కాబోతోంది. ఇక, తమిళ ప్రముఖ దర్శకుడు వెంకట్ ప్రభు రూపొందించిన వెబ్ సిరీస్ లైవ్ టెలికాస్ట్. ఇందులో కాజల్ ప్రధాన పాత్రలో నటించింది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సిరీస్‌లో కాజల్ టెలివిజన్ డైరెక్టర్ పాత్రలో కనిపించనుంది. ఈ వెబ్ సిరీస్ వచ్చే నెల 12వ తేదీన డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్‌కు రానుంది. ఈ రెండు వెబ్ సిరీస్‌లూ తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అందుబాటులోకి రానున్నాయి. మరి, డిజిటల్ తెరపై వీరిద్దరూ ఎలాంటి ఆదరణ సంపాదించుకుంటారో చూడాలి.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989